## పలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించిన ప్రజలు

రాయచోటి, ఏప్రిల్ 12 ప్రభాత వార్త



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి శనివారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు భారీగా వచ్చి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలను ఓపికగా విన్న మంత్రివర్యులు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అప్పటికప్పుడే బాధితుల సమస్యలు పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు వచ్చాయని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి పరిష్కరించాలని వారికి సూచించడం జరిగిందన్నారు. ఇకనుంచి రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 13 ఏప్రిల్ 2025

## కళ్యాణ రాముడు... కోదండ రాముడు...

### ఒంటిమిట్టలో వైభవంగా రథోత్సవం

రాజంపేట అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త



కోదండ రాముడు కళ్యాణ రాముడు అయ్యాడు. రాత్రి సీతమ్మను పరిణయమాడిన కోదండరాముడు తెల్లవారుజామున గజవాహనంపై పురవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శనివారం ఉదయం స్నపన తిరుమంజన సేవతో నూతన వధూవరులకు వేద పండితులు పంచామృతాభిషేకాలు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి రథోత్సవం పై కొలువు తీరారు. రథంపై వేద పండితులు స్వామికి పూజలు నిర్వహించారు. జై శ్రీరామ్ నినాదంతో వేలాదిమంది భక్తులు కోదండరామని రథోత్సవంలో పాల్గొన్నారు. అడుగడుగునా కళ్యాణ రాముడికి భక్తులు కర్పూర నీరాజనాలు అర్పించారు.నూతన వధూవరులకు దిష్టి పోయేలా గుమ్మడికాయలు కొట్టారు. రథోత్సవ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఉప కార్యనిర్వహణ అధికారి వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం ,ఇతర టిటిడి అధికారులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టకు మహర్దశ పట్టేనా..!

- చల్లని వెన్నెలలో చంద్రన్న హామీ..
- గతంలోలాగా శ్రీరామనవమి ఉత్సవాలకే పరిమితమా..
- దశాబ్దం క్రితమే ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంపై హామీ
- హంగులు సమకూరిస్తే కాని సాధ్యం కాదు



**చారిత్రాత్మక విశేషాల సమాహారం ఒంటిమిట్ట.. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన సాక్షాత్తు శ్రీరామచంద్రుడు సీతా, లక్ష్మణ సమేతంగా నడయాడిన పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట.. ఐశ్వర్య ప్రదాయిని శ్రీ మహాలక్ష్మీ స్వరూపమైన సీతమ్మ తల్లి దప్పిక తీర్చేందుకు పాతాళగంగను శ్రీరాములు ఒంటిమిట్ట భూమిపైకి తీసుకొచ్చిన ప్రాంతంగా ప్రసిద్ధి.. భాగవతాన్ని తెలుగులోకి అనువదించిన పోతనామాత్యులు జన్మస్థలం కూడా ఒంటిమిట్టే.. జాంబవంతుడిచే ఒకే శిలపై సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రుల మూలవిరాట్లు ప్రతిష్టించబడిన ప్రాంతంగా ఒంటిమిట్ట చరిత్రపుటలకెక్కింది.. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన ఒంటిమిట్ట ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా రూపుదిద్దే అంశం దశాబ్దకాలంగా హామీలకే పరిమితం.. తాజాగా ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణోత్సవంలో తిరుమల తరహాలో ఒంటిమిట్ట ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరాలని ఆశిద్దాం..**

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలు అందుకుంటున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం కావాలని శ్రీరామ భక్తులు కంటున్న కల రానున్న రోజుల్లో నెరవేరనుందా? లేక దశాబ్దకాలంగా ఇస్తున్న హామీల తరహాలోనే పురావస్తుశాఖ బూచిని చూపిస్తూ సరిపెడతారా? అన్న దానికి కాలమే సమాధానం చెప్పనుంది. ముఖ్యమంత్రి హోదాలో చల్లని వెన్నెలలో చంద్రన్న ఇచ్చిన హామీతో రానున్న రోజుల్లో ఒంటిమిట్టకు మహర్దశ చేకూరాలని భక్తులు ఆశిస్తున్నారు. నమో వేంకటేశాయా నామ స్మరణ ఎలా తిరుమలలో మారుమోగుతుందో ఆ తరహాలో ఒంటిమిట్టలో శ్రీరామనామస్మరణ ప్రతిధ్వనించ చాలన్న ఆకాంక్షను ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే తిరుమలలో లాగా నిత్యాన్నదాన పథకాన్ని ఒంటిమి ట్టలో ప్రవేశపెట్టాలని పేర్కొంటూ, ఈ విషయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో పెట్టి ఆమోదించి త్వరితగతిన అమలు చేయాలని కోరడమే కాకుండా సీతారాముల కళ్యాణోత్సవ వేదికపై నుండే టిటిడి చైర్మెన్ బి.ఆర్.నాయుదు నుండి హామీ ఇప్పించడం రాష్ట్ర వ్యాపితంగా సర్వత్రా శ్రీరామభక్తుల నుండి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆలయం చుట్టూ ఉన్న కొండలపై పుణ్యభూమిగా మార్చేందుకు ఆయుర్వేద మొక్కల పెం పకం జరిపాలని, అన్నమాచార్య జన్మస్థలం తాళ్లపాక, ఒంటిమిట్టలను కలుపుతూ ఆధ్యాత్మిక ఆలయ హబ్‌గా తీర్దిదిద్దాలన్న సంకల్పాన్ని కూడా చంద్రబాబు వ్యక్తపరచడం సంతోషించదగ్గ అంశమే అయ్యినప్పటికి ఈ విధమైన ప్రతిపాదన దశాబ్దకాలంగా హామీగానే మిగిలిపోతూ వస్తోంది. రాష్ట్రంలోనే 3 అత్యున్నత గోపురాలతో అపూర్వ శిల్ప సంపదతో నిర్మించబడిన శ్రీ కోదండరామాలయం కలిగిన ఒంటిమిట్ట ఇతిహాసము ఆధ్యాత్మి కతకు అద్దం పడుతుంది. పిలిస్తే పలికే దైవంగా ఇక్కడి శ్రీ కోదండరాముల వారిని భక్తులు కొలుస్తున్నారు. మరో అయోధ్యగా, రెండవ భద్రాదిగా, ఏకశిలానగరంగా ఒంటిమిట్ట పేరుగాంచింది. ఇప్పటివరకు శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల వరకు తిరుమల తిరుపతి దేవస్థానం ఒంటిమిట్టలో నభూతో నభవిష్యత్తు అన్న రీతిన నిర్వహిస్తూ వస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. అల వైకుంఠపురిని, తిరుమల గిరులను ఒం టిమిట్టకు తీసుకొచ్చారన్న రీతిన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక ప్రియులను విశేషంగా ఆకర్షిస్తు న్నాయి. ఒంటిమిట్టను ఆధ్యాత్మిక ఆలయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలంటే నిత్యాన్నదాన, ఆయుర్వేద మొక్కల పెంపకంతోనే సాధ్యం కాదన్నది రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాల్సి ఉంది. ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రానికి అవసరమైన హంగులను సమకూర్చినప్పుడే ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం అవుతుంది. ఈ విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం కూడా ఆలోచన చేయాల్సి ఉంది. అయితే ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం పురావస్తుశాఖ ఆధీనంలో ఉండడంతో అభివృద్ధిపరంగా నేరుగా నిర్ణయాలు తీసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానానికి అవకాశాలు లేవు. అయితే పురావస్తుశాఖ పరిధి తరువాత ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంకు అవసర మైన హంగులు సృష్టించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానానికి ఎలాంటి అడ్డంకులుండవు. అయినప్పటికి ఆ దిశగా పడుతున్న అడుగులు తక్కువనే చెప్పాలి. ఒంటిమిట్ట చరిత్ర ఆధారంగా చూసినా చారిత్రక ప్రాచుర్యం కనిపిస్తోంది. 11వ శతాబ్దంలో చోళులు నిర్మించిన ఆలయ చరిత్ర తెలుపుతూ మహాగోపుర బాగాన రెండు శాస నాలున్నాయి. ఈ శాసనాల ఆధారంగా విజయనగర పాలకులు ఆలయ అభివృద్ధికి కృషి చేయగా, ఆలయ గోపుర నిర్మాణం చోళ పద్దతికి దర్పణం పడుతుండగా, శిల్పకళ విజయనగర ప్రభువుల నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. 12 స్థంభాలతో నిర్మించిన ఆలయ మండపంలోని ప్రతి స్థంభంలో రామాయణ గాథలు సుం దరంగా తీర్చిదిద్దారు. శ్రీ వేంకటేశ్వరునిపై 32వేల సంకీర్తనార్చన చేసిన అన్నమాచార్యులు శ్రీ కోదండరాము న్ని కీర్తిస్తూ సంకీర్తనార్చన చేశారు. పురాతన చరిత్రకు అద్దం పడుతున్న ఒంటిమిట్టను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలంటే ఆధ్యాత్మిక పర్యాటక వాతావరణాన్ని ఒంటిమిట్టకు తీసుకురావాల్సి ఉంది. ఇందు కోసం రామాయణ చరిత్రపుటలతో మ్యూజియం లాంటివి ఏర్పాటుతో పాటు, ఆలయం ఎదురుగా ఉన్న చెరు వును సుందరంగా తీర్చిదిద్దడం, ఇందులో పర్యాటకులను ఆకర్షించేందుకు బోటింగ్ వసతి లాంటివి కల్పిం చాల్సి ఉంది. తిరుమల తరహాలో ఆలయం సమీపంలో నాదస్వర నీరాజనం లాగా ఆడిటోరియ నిర్మాణం జరిపి ఆధ్యాత్మిక విశేషాలతో ప్రసంగాలు, నిత్యం నాదస్వర గానామృతం, సంగీత సభలు, హరికథలు, సాంస్కృతిక కార్యక్రమాలు లాంటివి జరపాలి. వేద పాఠశాల, సంగీత నృత్య కళాశాల ఏర్పాటుతో పాటు, రైల్వే సౌకర్యాలు, ప్రధాన రహదారిలో ఆర్చిల నిర్మాణం, ఆధ్యాత్మికతలో కూడిన అనేక అంశాలను జోడిం చాల్సి ఉంది. ప్రత్యేక ఉద్యానవనాలతో భక్తులను, పిల్లలను ఆకర్షించే విధంగా ఒక రోజైనా విశ్రాంతి తీసుకునే విధంగా ఆధ్యాత్మిక విశేషాలతో వాతావరణాన్ని కల్పించాల్సి ఉంది. అలాగే ఒంటిమిట్టలో భగవత్ స్వరూపులైన శ్రీరాములు, లక్ష్మణులచే రూపుదిద్దుకున్న శ్రీరామతీర్థం, లక్ష్మణతీర్థాలు భక్తులు సందర్శించి పూజలు నిర్వహించే రీతిన ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దాలి. జన్మస్థలమైనందున పోతనామాత్యుల అవశేషాలు, భాగవతంను తెలిపే ప్రత్యేక రూపాలతో కట్టడాలు కల్పించడం, జాంబవంతుడి విగ్రహంతో ఉద్యానవనం, ప్రత్యేక ఆలయ నిర్మాణం లాంటి ఎన్నో విశేషాలను ఒంటిమిట్టకు కల్పించడం అవసరం. ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాల్సి ఉంది. ఇలాంటి ఆధ్యాత్మిక ఆకర్షణలను ఒంటిమిట్టకు కల్పించినప్పుడే ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ఒంటిమిట్ట రూపుదిద్దుకునేందుకు వీలవుతుంది.

## కంకర దొంగలించాల్సినంత అవసరం తమ కుటుంబానికి లేదు

### మంత్రి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి ఏప్రిల్ 12 ప్రభాతవార్త



కంకర దొంగలించాల్సిన అంత అవసరం తమ కుటుంబానికి లేదు అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు శనివారం స్టేట్ గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా మా కుటుంబం రాజకీయాల్లో ఉంటూ నిక్కచ్చిగా రాజకీయాలు చేస్తున్నామన్నారు. రాయచోటిలో నీకు అడ్రస్ ఉందా అని ప్రశ్నించారు. గత 15 సంవత్సరాలుగా టిడిపి ఇన్చార్జిగా ఉంటూ సూడో ఎమ్మెల్యేగా పనిచేశావన్నారు. వేలాది మంది కార్యకర్తల, మహిళల మాన, ధన ప్రాణాలతో అడుకున్నావన్నారు. లక్కిరెడ్డి పల్లెలో, రాజంపేటలో, రాయచోటిలలో నాలుగు సార్లు ఓడిపోయిన వ్యక్తి దుస్తులు ఊడదీసి కొడుతాడు అంటా ఎప్పుడు మీరు అధికారంలోకి వచ్చేది, ఇంకా భ్రమలో ఉన్నావా రమేష్ రెడ్డి. రూ.11 కోట్లకు అమ్ముడుపోయి వైసిపిలో చేరావన్నారు. వైసిపి పార్టీలో నీ స్థానం ఎంటీ రమేష్ రెడ్డీ అని ప్రశ్నించారు. 9 నెలలుగా అధికారంలో ఎక్కడైనా దందాలు చేశామా అని ప్రశ్నించారు. క్రషర్ల యాజమానుల దగ్గర డబ్బులు వసూలు చేసినట్లు నిరూపించ గలవా. గత టిడిపి హయాంలో నీరు చెట్టు కింద బినామీ పేర్లు పెట్టి డబ్బులు నొక్కింది నీవు కాదా అని ప్రశ్నించారు. మాపై నిందలు వేయడం మానుకోవాలన్నారు. ఆ నాడు జగన్ గురించి ఏమి మాట్లాడినావు గుర్తు ఉందా. ఈ నాడు ఏమి మాట్లాడుతున్నావు. మతి ఏమైనా భ్రమించినదా. రౌడీయిజం గురించి మాట్లాడు తున్నావు, ముందు రౌడీయిజం లేదా అని ప్రశ్నించారు. నీ పక్కన ఉన్న వాళ్ల రౌడీషీటర్లు కాదా అని ప్రశ్నించారు. నీ క్రషర్ మిషన్ కు ఫైన్ వేపించానని చెబుతున్నావు, నేను ఏమైనా మైనింగ్ మినిస్టర్నా, ఎన్ఫోర్సు మెంట్ అధికారులు రూ.12 కోట్లు నీ క్రషర్ మిషన్ కు ఫైన్ వేస్తే నేను బాధ్యునా అని ప్రశ్నించారు. నేషనల్ హైవే అధికారులు నీకు పనులకు సంబంధించి అనుమతులు రాలేదని నోటీసులు పంపారు తెలియదా. నెల్లూరు వ్యక్తులకు పనులు చేయడానికి అనుమతులు వస్తే నీవు రాత్రి పూట జెసిబి, రోడ్డు రోలర్లతో పనులు చేయడం నిజం కాదా. వైఎస్ భారతిపై కామెంట్లు చేసిన వ్యక్తిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారన్నారు. వచ్చే 2029లో నీవు వైసిపి అభ్యర్థివా అని ప్రశ్నించారు. గతంలో టిడిపి పార్టీలో చేసిన తప్పులవల్ల నీకు టిక్కెట్ రాలేదన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడలిని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అందరి కృషితోనే సీతారాముల కళ్యాణం విజయవంతం

### కడప ఎస్పీ ఈ.జి.అశోక్ కుమార్

రాజంపేట అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కళ్యాణ ఘట్టం విజయవంతంగా, ఎలాంటి చిన్న ఘటనకు తావులేకుండా ముగిసేలా అవిశ్రాంతంగా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, ఏ.పి.ఎస్పి, సివిల్, ఏ.ఆర్, ఇతర జిల్లాల నుండి వచ్చిన సిబ్బంది, జిల్లాలోని ఇతర ప్రత్యేక విభాగాల సిబ్బందిని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమంకు పలువురు రాష్ట్ర ప్రముఖులు హాజరైన నేపథ్యంలో సజావుగా నిర్వహించడంలో పోలీస్ అధికారులు, సిబ్బంది చూపిన నిబద్దత, అంకిత భావం, సమయస్ఫూర్తి అభినందనీయమని ఎస్పీ తెలిపారు. అందరి సమష్టి కృషి కారణంగానే విజయవంతంగా, ఎలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా బందోబస్తు నిర్వహించగలిగామని ఎస్.పి తెలిపారు. ఎవరికి కేటాయించిన విధులను వారు అప్రమత్తంగా ఉంటూ సమర్ధవంతంగా నిర్వర్తించడం, వేలాదిగా తరలివచ్చిన సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సాఫీగా సాగేలా నిరంతరం పర్యవేక్షించడం, ప్రసాదాల వితరణ కౌంటర్లు, గ్యాలరీ, ఆలయ క్యూ లైన్ల వద్ద బందోబస్తు విధులు నిర్వహించిన సిబ్బందిని ఎస్.పి అభినందించారు. పోలీస్ శాఖ విజయవంతంగా విధులు నిర్వహించేలా సమన్వయంతో కృషి చేసిన టి.టి.డి, ఫైర్, రెవిన్యూ, ఏ.పి ట్రాన్స్ కో, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, మీడియా ప్రతినిధులకు జిల్లా ఎస్పి ధన్యవాదాలు తెలిపారు.

## ఒంటిమిట్టలో శ్రీరామ ప్రాజెక్ట్ కు సీఎం గ్రీన్ సిగ్నల్

రాజంపేట అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఒంటిమిట్టను ఆధ్యాత్మిక గమ్యస్థానంగా మార్చేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఒంటిమిట్ట క్షేత్రంలో శ్రీ సీతారామ కళ్యాణం విజయవంతంగా నిర్వహించిన అనంతరం ఒంటిమిట్ట ఆలయ అభివృద్ధి, యాత్రికుల సౌకర్యాలపై గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో శ్రీ జె.శ్యామలరావు, కడప కలెక్టర్ శ్రీధర్ ఇతర అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆలయాన్ని సందర్శించే యాత్రికుల సంఖ్య ఎక్కువగా ఉందని, పెరుగుతున్న యాత్రికుల సంఖ్యకు తగినవిధంగా సౌకర్యాలను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒంటిమిట్ట క్షేత్రం అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. తిరుపతి కాణిపాకం తాళ్లపాక , గండికోట (నైట్ హాల్ట్), ఒంటిమిట్ట శ్రీ కాళహస్తిసర్క్యూట్‌లను 2 రోజుల/3 రోజుల పర్యటనతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని టీటీడీ, టూరిజం శాఖకు సీఎం ఆదేశించారు.ఒంటిమిట్ట చెరువును సుందరీకరించి, బోటింగ్ సౌకర్యంతో మధ్యలో జాంబవంతుని విగ్రహం ఏర్పాటు చేయాలని సూచించారు.టీటీడీ, దాతలు, ప్రయివేట్ ఆపరేటర్ల ద్వారా ఒంటిమిట్టలో వసతి మెరుగుకు ప్రణాళిక రూపొందించాలని,మిగిలిన ఆలయ పునరుద్ధరణ పనులన్నీ పురావస్తు శాఖ సహాయంతో చేపట్టాలని సూచించారు.రామతీర్థం, లక్ష్మణ తీర్థం తీర్థాల యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తూ అభివృద్ధి చేయాలని ఆదేశించారు. రామాయణం, హిందూత్వ విలువలను తెలిపే విధంగా పోతనగిరి పై శ్రీరామ ప్రాజెక్టు రూపొందించాలని పేర్కొన్నారు. ఒంటిమిట్టలో భక్తులందరికీ నిత్యాన్నదానం ప్రారంభించేందుకు అన్నప్రసాద భవనం నిర్మాణం చేపట్టాలని కోరారు. ఒంటిమిట్టను ఆధ్యాత్మిక క్షేత్రంగా ,మతపరమైన టూరిజం సర్క్యూట్‌లో భాగంగా చేయడానికి ఆలయం, పరిసర ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరుగుపరచడానికి, యాత్రికుల సౌకర్యాలను మెరుగుపరచడానికి ఒక బృహత్తర ప్రణాళిక తయారు చేయాలి ఆదేశించారు.



## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రభుత్వం కృషి చేస్తోంది

రాయచోటి ఏప్రిల్ 12 ప్రభాత వార్త

శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మరియు జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ… రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా అన్ని కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతోంది. అన్ని ప్రభుత్వ శాఖలలో కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు సమన్వయంగా పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు సిద్ధిస్తాయి. రెవెన్యూ వ్యవస్థను పటిష్టంగా అమలుపరిస్తే ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయి. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో వివాదాలు నెలకొన్నాయి. వాటన్నిటిని పరిష్కరించేందుకు జిల్లాలో రెవెన్యూ, రీసర్వే సదస్సు కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా కిందిస్థాయిలో ఉన్న సెక్రటరీలు, సర్వేయర్లు, వీఆర్వోలు కొద్దిమంది అలసత్వం వల్ల తాసిల్దార్లు, జేసి, కలెక్టర్ లపై ఒత్తిడి వస్తోందని తెలుస్తోంది. ప్రతి నియోజకవర్గంలో కలెక్టర్ జెసి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి అక్కడికి వీఆర్వోలు, వీఆర్ఏ, విఎస్ తదితర రెవెన్యూ సిబ్బందిని పిలిపించి సమస్యల పై చర్చించి శాశ్వత పరిష్కార మార్గాలు చూపి ప్రభుత్వ గౌరవాన్ని కాపాడాలి. గత ప్రభుత్వంలో రెవెన్యూపరంగా రికార్డులన్నీ తారుమారయ్యాయి. రెవిన్యూ శాఖలో రికార్డులన్నీటిని పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి లో పునరావాసం కోసం మంజూరు చేయాల్సిన రూ. 6.50 కోట్లు నిధులు విడుదల చేయాలి. అలాగే రాయచోటి రింగ్ రోడ్డు వద్ద గుంతల వల్ల చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. కోర్టు పరిధిలో ఉన్న సమస్యకు పరిష్కారం చూపి త్వరితగతిన రింగ్ రోడ్డు పూర్తి చేసేందుకు కృషి చేయాలి. వెలిగల్లు నుంచి రాయచోటి నియోజకవర్గం మొత్తానికి రూ.290 కోట్లతో నీటి సరఫరాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆమోదం తెలిపారు. దీనికి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. ఆరు మండలాలకు సంబంధించిన డీపీఆర్ ను త్వరగా పూర్తిచేసి పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేయాలన్నారు. సంబేపల్లి మండలంలో ఏర్పాటుచేసిన గృహ నిర్మాణ లేఔట్ లో దాదాపు 2500 వరకు ప్లాట్లు ఖాళీగా ఉన్నాయి. అక్కడ తప్పకుండా మౌలిక వసతులన్నీ కల్పించి… రాయచోటి మున్సిపాలిటీకి సంబంధించిన 33 వార్డుల్లోని పేదలకు అక్కడ ఇంటి స్థలాలు ఇవ్వవచ్చు. ఈ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలి. అలాగే ఇంచార్జి మంత్రివర్యులు ఆధ్వర్యంలో రాయచోటిలో 50 పడకల క్రిటికల్ కేర్ ఏర్పాటు చేసుకోవడం కూడా సంతోషించదగిన విషయం. రాయచోటి లో ఉన్న రెండు అన్న క్యాంటీన్లలో ఆరు నెలల నుంచి ఒక పైసా కూడా తీసుకోకుండా.. మేము, మా కార్యకర్తలు ఉచితంగా ప్రజలకు ఆహారం అందిస్తున్నాం. వికలాంగత్వం ఉన్నవాళ్లు సదరం సర్టిఫికెట్ల కొరకు ఎక్కడెక్కడికో చాలా దూరం వెళ్ళవలసి వస్తోంది. రాయచోటి చుట్టుపక్కల 50 కిలోమీటర్ల పరిధిలో సదరం ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా ఇన్చార్జి మంత్రివర్యులు కోరుతున్నామన్నారు. రాయచోటి మున్సిపాలిటీలో నీటి వసతి, డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఎన్నడు లేని విధంగా అన్ని గ్రామాలలో పల్లె పండుగ ద్వారా సిసి రోడ్లు వేసుకున్నాం. ఆ పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులను త్వరగా చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి మంత్రివర్యులు కోరారు. గుంతల రహదారులను మరమ్మత్తు చేయడానికి నియోజకవర్గానికి రూ.6.50 కోట్లు మంజూరు చేసినందుకు ఆర్ అండ్ బి శాఖకు చెందిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, మరొక రూ 5 కోట్లు కేటాయిస్తే నియోజకవర్గంలోని అన్ని రోడ్లు బాగు చేసుకుంటామని పేర్కొన్నారు. అలాగే పంచాయతీ పరిధిలోని రోడ్లను కూడా బాగు చేసుకుంటే, ప్రభుత్వం చేపట్టిన చర్యలతో ప్రజలలో కూడా మంచి అభిప్రాయం ఏర్పడుతుందని మంత్రి పేర్కొన్నారు.




## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పై చేయి

### 93తో కృష్ణాజిల్లా మొదటి స్థానం.. 54తో చిత్తూరు జిల్లా చివరి స్థానం

### 75తో మెరుగైన కడప జిల్లా ఉత్తీర్ణత శాతం

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను విడుదల చేశారు సెకండియర్ ఫలితాల్లో కృష్ణా జిల్లా 93 శాతం ఉత్తీర్ణత శాతంతో అగ్రస్థానంలో నిలిచింది. 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లా అట్టడుగు స్థానానికి పరిమితమైంది. కడప జిల్లా 75 ఉత్తర శాతం సాధించి స్థానాన్ని మెరుగుపరచుకుంది పరీక్షల ఫలితాలలో అమ్మాయిలే పైచేయి సాధించారు. ఇంటర్ బోర్డ్ ఎగ్జామ్స్ ఫలితాలలో గత 10 పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు చేశారు. ఫస్టియర్ లో 70 విద్యార్థులు శాతం పాస్ కాగా, రెండో సంవత్సరంలో 83 మంది ఉత్తీర్ణత సాధించారు. కడప జిల్లా మొదటి సంవత్సరం పరీక్షలు 15301 మంది పరీక్షలు రాయగా 9295 మంది ఉత్తీర్ణత సాధించారు 61 పాసు నమోదయింది ద్వితీయ సంవత్సరంగా 12878 ప్రజలు హాజరు కాగా 9688 మంది ఉత్తీర్ణత సాధించారు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు మొత్తంగా గత పది సంవత్సరాలుగా ఇంటర్ పరీక్షలలో కడప జిల్లా ఉత్తీర్ణత శాతం మిగతా జిల్లాలతో పోల్చుకుంటే చాలా వెనుకబడి ఉండేది. 2025 సంవత్సరం గాను 75 ఉత్తీర్ణత సాధించారు, రాష్ట్ర వ్యాప్తంగా ఫస్టియర్ పాస్ పర్సంటేజీ..4,87,295 మంది ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు హాజరుకాగా, 3,42,979 మంది పాసయ్యారు. ఫస్టియర్ ఒకేషనల్లో 38,553 మంది పరీక్షలకు హాజరుకాగా, వీరిలో 23,991 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఓవరాల్ గా చూస్తే 70 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఒకేషనల్ లో అయితే 62 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ పాస్ పర్సంటేజీ..ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు 83 శాతం పాస్ అయ్యారు. సెకండియర్ లో 4,22,030 మంది విద్యార్థులు ఎగ్జామ్ హాజరుకాగా, 3,51,521 మంది పాసయ్యారు. ఒకేషనల్ విద్యార్థులలో 33,289 మంది పరీక్ష రాయగా, 25,707 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విద్యార్థులలో 77 శాతం పాస్ అయ్యారు ఫస్టియర్లో అమ్మాయిలు 75 శాతం పాస్ కాగా, బాలురు 66 శాతం పాసయ్యారు. ఫస్టియర్ ఒకేషనల్ లో అయితే అమ్మాయిలు 71 శాతం పాస్ కాగా, బాలురు 50 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ లో అమ్మాయిలు 86 శాతం పాస్ కాగా, అబ్బాయిలు 80 శాతం పాసయ్యారు. ఒకేషనల్ లో అమ్మాయిలు 84 శాతం పాస్ కాగా, అబ్బాయిలు 67 శాతం ఉత్తీర్ణత సాధించారు. రీకౌంటింగ్‌కు అవకాశం..ప్రకటించిన ఫలితాల్లో అనుమానాలు ఉంటే రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన తేదీలను ప్రకటించారు. ఈనెల 13వ తేదీ నుంచి 22వ తేదీ వరకు విద్యార్థులు అప్లై చేసుకోవచ్చు. అదే విధంగా ఫెయిలైన విద్యార్థుల కోసం థియరీ సప్లిమెంటరీ పరీక్షలను వచ్చే నెల 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్ సప్లిమెంటరీ పరీక్షలను వచ్చే నెల 28వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జిల్లా కేంద్రాలలో మాత్రమే నిర్వహిస్తామని ప్రకటించారు. సప్లిమెంటరీ పరీక్షలు రాయాలనుకునే విద్యార్థులు ఈ నెల 15వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పరీక్ష ఫీజును చెల్లించాలని సూచించారు.

## తెలుగు తమ్ముళ్లు బాహా బాహి

రైల్వే కోడూరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త...



టిడిపి కార్యాలయంలో శనివారం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మరియు జోన్ 4 కోఆర్డినేటర్లు వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న టిడిపి తమ్ముళ్లు కార్యాలయంలోకి చోరబడి బాహాబాయి కి దిగారు గత కొంతకాలంగా టిడిపి అధికార పార్టీ నాయకులపై కొన్ని వర్గాల చెందిన నాయకులు మరియు కార్యకర్తలు మనోభావాలు దెబ్బతింటున్నాయని కారణంతో ఒక్కసారిగా ఇన్చార్జి మంత్రి మరియు జోన్ 4 నాయకులు ఒక్కసారిగా టిడిపి కార్యాలయానికి రావడంతో అందులో సమావేశాన్ని కొంతమందితోనే చర్చిస్తున్నారన్నారు సమాచారం రావడంతో మూడు వర్గాలకు చెందిన నాయకుల అభిమానులు అభిమానులు కార్యకర్తలు దాడి చేశారని ఆఫీసులో ఉన్న అద్దాలను కుర్చీలను ధ్వంసం చేశారు కేవలం ఒక వర్గానికే కొమ్ముకాస్తున్నారు అన్న సమాచారంతో ఉప్పొంగిన ఆవేశంతో కార్యకర్తలు బహిరంగంగానే రచ్చ కు దిగినట్లు కార్యకర్తల్లో కొంతమంది చర్చించుకుంటున్నారు అయితే ఈ ఘర్షణలో వై కోటకు చెందిన ఈశ్వరుని టిడిపి కార్యకర్తకు మెడ దగ్గర చేతి దగ్గర అద్దాలు గుచ్చుకోవడంతో తీవ్రంగా రక్తస్రావం అయినట్లు మరో వ్యక్తి కూడా గాయాలయ్యాయని తెలిసింది అదేవిధంగా స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో కొంతవరకు రచ్చ తగ్గింది 9 నెలలుగా టిడిపి కార్యకర్తలు పలు రకాలుగా ఓపికతో ఉన్నా కూడా అధికార పార్టీకి చెందిన ఒక వర్గం కుటుంబ పాలన ను వ్యతిరేకించి ఈ దాడికి కారణమైనట్లు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

## హుందాతనం, జవాబుదారీ తనం ఉండాలి

రాయచోటి ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ప్రజా క్షేత్రంలో హుందాతనం, జవాబుదారీ తనం ఉండాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కాంత్ రెడ్డి అన్నారు. నిన్న నుంచి రాయచోటిలో జ రుగుతున్న పరిణామాలు దురదృష్టకరమన్నారు. మా జీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి కి చెందిన కాంపౌం డ్ లో ఉన్న మెటీరియల్స్ ను అక్రమ తరలింపు సంఘటన చాలా బాధాకరమ న్నారు. బాధ్యతమైన పదవులలో ఉన్నటువంటి సమయంలో ఇటువంటి సం ఘటనలు జరిగినప్పుడు, ఇటువంటి ఆరోపణలు వచ్చినప్పుడు తగు విచారణ జరిపించి, తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా స్వామ్యంలో ఆరోపణలు వచ్చినప్పుడు తమ సచ్ఛీలత నిరూపించుకోవడానికి ప్రయత్నం చేయాలే కానీ ఎదురు దాడి చేసి, ఆ పదవికున్న గౌరవం లేకుండా మాట్లాడడం సరైన పరి ణామం కాదన్నారు. వీటినన్నింటినీ గమంచుకుని ఈ ప్రాంత ప్రజలకు మం చి, మేలు జరిగేలా కృషి చేయాలని, హుందా తనంగా వ్యవహరించాలని శ్రీ కాంత్ రెడ్డి కోరారు.

## అక్షర ..దే అగ్రస్థానం.. నేటికీ.. ఏనాటికి...!!

వేంపల్లి, ఏప్రిల్.12:(ప్రభాత వార్త)



నేడు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో వేంపల్లి అక్షర బాలికల జూనియర్ కళాశాల బాలికలు మండల స్థాయిలో మొదటి స్థానం సంపాదించా రని కళాశాల కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయ భారతి తెలిపారు. మొదటి సంవత్సరం యం.పి.సి విభాగం లో 445 మార్కులతో వైష్ణవి సుకన్య మం డలం ఫస్ట్ గా నిలిచారు. ద్వితీయ సంవత్సరం యం.పి.సి విభాగం లో 963 మార్కులతో యస్.పాతిమా , బైపిసి విభాగం లో 956 మార్కులతో వి.వైష్ణవి మండల స్థాయి లో మొదటి స్థానం సాధించారు. మొదటి సంవత్సరం లో యస్.ముబీనా 433 మార్కులతో మండలం లో ద్వితీయ స్థానం తో పాటు 400పైగా 8 మంది బాలికలు సాధించారు. రెండవ సంవత్సరం లో కె. ముత్యాలమ్మ , యస్.అప్సీన్ లు 962 మార్కులతో మండల ద్వితీయ స్థానం తో పాటు 8 మంది బాలికలు 900. పైగా మార్కులు సాధించారని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల వద్ద బాన సంచా పెల్చి సంబరాలను ఘనంగా నిర్వహించి. ఈ విజ యం మాకే సొంతం అని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## నీటి కుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతి

చిట్వేలి ఏప్రిల్ 12 ప్రభాతవార్త.

మండల పరిధిలోని ఎం రాచపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి ప్రమాదవశా త్తు ఆడుకుంటూ నీటి కుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. వివరాలలోకివెలితే మృతి చెం దిన చొక్కారాజు దేవాన్స్(7)తండ్రి నరసింహారాజు తల్లి చంద్రకళ వీరికి ఇద్దరు కుమారులు కాగా దేవాన్స్ పెద్దకుమారుడు.చొక్కారాజు.విజయ్(7)తండ్రి శేఖర్ రాజు తల్లి విజయలక్ష్మి వీరికి ముగ్గురు కుమారులు కాగా విజయ్ చిన్నకుమా రుడు అలాగే రెడ్డిచెర్ల. యశ్వంత్ (6)తండ్రి వెంకటేష్ తల్లి సుప్రజ వీరికి ము గ్గురు కుమారులు కాగా యస్వంత్ పెద్దకుమారుడు. వీరు ముగ్గురు ఆడుకుం టూ కుంటలోకి దిగి లోతు ఉండడంతో ప్రమాదం జరిగింది. గ్రామస్తులు గుర్తించి చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషాద సంఘటనతో గ్రామమంతా శోకస ముద్రంలో మునిగిపోయింది.

**చిన్నారుల మృతి అత్యంత బాధాకరం. ఎమ్మెల్యే అరవ:**

ఎం.రాచపల్లి లో చిన్నారుల మృతి దురదృష్టకరమని,బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరవ.శ్రీధర్,నియోజకవర్గం టిడి పి ఇంఛార్జి ముక్కా.రూపానందరెడ్డి, ఖాదీ బోర్డు చైర్మన్ కెకె చౌదరీలు అన్నా రు. శనివారం వారు గ్రామాన్ని సందర్శించారు.ఈసందర్భంగా మృతిచెందిన చిన్నారుల మృతదేహాలను,బాధితకుటుంబాలను పరమార్శించారు. మృతదే హాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ఒకేరోజు ముగ్గురు చిన్నారులు మృతి చెందడం హృదయ విధారకరమన్నారు.ఈసంఘటన తమ ను కలచివేసిందన్నారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందించి ఆదుకుంటామన్నారు.శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ ప్రజలుపాల్గొన్నారు.



## చైతన్య పాఠశాల మూడవ వార్షికోత్సవ వేడుకలు

సుండుపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



చైతన్య పాఠశాల మూ డవ వార్షికోత్సవ వేడుకల ను డాక్టర్ కొండూరు రెడ్డ య్య రాజు వశిష్ట అండ్ చైతన్య పాఠశాల రెస్పాం డెంట్ ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎంఈ ఓ 2 ఎం రవీంద్ర నాయక్ ఎంఈఓ అమూల్యమైన సందేశాన్ని పిల్లలకి అందజేశారు. అలాగే మరో అతిథి శ్రీనివాసులు శ్రీనివాసా ఐఏఎస్ అకాడమీ తిరుపతి విద్యార్థులు ఏ విధంగా చదవాలో దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో ఆర్ వెంకటరామరాజు స్కూల్ అసిస్టెంట్ చిన్న ముక్క పల్లి రాయచోటి ఉపాధ్యాయులు కూడా తన అమూల్యమైన సం దేశాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదం డ్రులు విద్యార్థులు వశిష్ట చైతన్య పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమావేశాన్ని విజయవంతం చేయండి

పీలేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్.టి.ఏ) ఆధ్వర్యంలో సర్వసభ్య సమావే శం ఆదివారం ఉదయం 9:30 గంటలకు చిత్తూరు నగరంలోని విజయం డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నట్టు రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి గంగాధర్ తెలిపారు. ఈ విషయాన్ని శనివారం స్థానిక మీడియాకు వెల్లడించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు డి. ప్రసాద్ రావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు శాసనస భ్యులు గురుజాల జగన్మోహన్ తోపాటు చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు శాసన సభ్యులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఉపా ధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై లోతుగా చర్చించనున్నామని గంగాధర్ తెలిపారు. ఈ సమావేశం దిశానిర్దేశకంగా నిలుస్తుందని గంగాధర్ పేర్కొన్నారు. కావున ఉపాధ్యాయులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గొల్లపల్లె గ్రామంలో స్టార్టర్ వైర్లు చోరీ,

మైదుకూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

మైదుకూరు మున్సిపాలిటీలోని 23వ వార్డు పరిధిలోని గొల్లపల్లె గ్రామంలో శుక్రవారం రాత్రి పెద్ద సంఖ్యలో దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. పొలాల్లో పంటకు నీరు పెట్టుకునే సమయంలో స్టార్టర్ వద్ద కేబుల్ లను కట్ చేసి ఎత్తు కు పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒకే రాత్రి పొలాల్లోని 15 బోర్ల వద్ద స్టార్టర్ కేబుల్ లను దొంగతనం చేసిన దొంగలు అంతేకాకుండా గుం పులు గుంపులుగా ఊర్ల మీద పడి కేబుల్ వైర్లను దొంగతనం చేస్తూ రైతులకు నష్టం కలిగించేలా దొంగతనానికి పాల్పడుతున్న దొంగల ముఠాను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసులను అభ్యర్థిస్తున్నారు.

## గురుకులంలో 100 కు 100 శాతం





బ్రహ్మం గారి మఠం ఏప్రిల్ 12 ప్రభాతవార్త.

మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల) నందు శనివారం వెలుబడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ద్వితీయసంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు100 ఫలితాలు రాగ, మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు 93 శాతం ఫలితాలతో విద్యార్థులు విజయం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ టి. ఉమామ హేశ్వరుడు పేర్కొన్నారు. అలాగే ఎస్ వి బి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం లో గోవిందాయ పల్లి బైపిసి లో 841, ద్వితీయ స్థానం లో రహీంబి 688, ఎంపీసి లో జి రాజేశ్వరి 674 మార్కులు తో మంచిఫలితాలు వచ్చాయని ప్రిన్స్ పాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ తెలిపారు. మంచి మార్కులు సాధించినందుకు గాను ప్రిన్సిపాల్ గారు మరియు సిబ్బంది తోటి అధ్యాం కులను,విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాలవైస్ ప్రిన్సిపా ల్ సుబ్బరామయ్య లెక్చరర్లు గురు రత్నం, హిదాయాతుళ్ళ,బసిరెడ్డి, ప్రవీణ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదానం గొప్ప పుణ్యకారం

రామాపురం,లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 12, ప్రభాత వర్త



అన్నదానం గొప్ప పుణ్య కార్యమని లై న్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు లైన్ హరీష చంద్ర పే ర్కొన్నారు శనివారం ప్రేమాలయం ఆశ్రమం లో అన్నదాన కార్య క్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ కుంపటి సిద్ధయ్య వర్ధంతి సందర్భముగా భార్య కుంపటి భాగ్యమ్మ గారి ఆర్థిక సహాయం తో ప్రేమాలయం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఉపాధ్యక్షుడు లయన్ వి.హరీష్ చంద్ర తెలిపారు. ఈ కార్యక్ర మంలో దాత కుటుంబ సభ్యులు అమల,రమాదేవి,కుంపటి హరిబాబు,లక్ష్మీ దేవి,వెంకట తేజశ్రీ,అరవింద్ జోషిత్ మరియు ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉనికి కోసమే రాచమల్లు దుష్ప్రచారం

ప్రొద్దుటూరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త



మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మైదు కూరు రోడ్డు విస్తరణ పనుల్లో అవినీతి అవకతవకలు జరిగాయని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శలు చేయడం కేవలం ఉనికి కోసమే తనపై దు శ్రప్రచారం చేస్తున్నాడని కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి విమర్శించారు శనివారం తన కార్యా లయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మైదు కూరు రోడ్డు 100 అడుగుల మేర విస్తరణ పనులు చేపట్టామని అందులో ఎ లాంటి అవినీతి అవకతవకలకు పాల్పడలేదని తెలిపారు. ప్రజలకు సౌకర్య వం తంగా ఉండేలా ప్రణాళిక బద్ధంగా రోడ్లు విస్తరిస్తున్నామని రోడ్ల విస్తరణలో ఎవ రికి ఎలాంటి నష్టం వాటిల్ల లేదని తెలిపారు. కొత్త బస్టాండు సమీపంలో ఉన్న తన కుటుంబానికి చెందిన గదులు గతంలోనే స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధిక ధరతో కొనుగోలు చేశామని తెలిపారు మాజీ ఎ మ్మెల్యే రాచమల్లు విమర్శల్లో ఎలాంటి నిజం లేదని ఆర్ అండ్ బి తమ స్థలా న్ని స్వాధీనం చేసుకోలేదని, తమకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని ఆ యన తెలిపారు ఇప్పటికైనా నిజాలు తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు విమర్శలు చేస్తే బాగుంటుందని సూచించారు.

## సైద్ధాంతిక సారథిసాంస్కృతిక వారధి మాకినేని

బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 12 ప్రభాత వర్త



పీడత ప్రజల విముక్తి కోసం అలుపెరగని పోరా టం చేసిన యోధుడు మా కినేని బసవపున్నయ్య గారి వర్ధంతికి చిత్రపటానికి సిపి ఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించి ఈ సందర్భంగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూమాకినేని బసవపున్నయ్య భారత కమ్యూనిస్టు ఉ ద్యమ అత్యున్నత నేతల్లో ముఖ్యులు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎర్రంపల్లి అజయ్, పార్టీ నాయకులు ఆంజనేయులు, రాహు ల్, భాస్కర్, గురయ్య, అరవింద్ లు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వటువులకు సామూహిక ఉపనయనం

బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మే నెల 2వ తేదీన వైశాఖ శుద్ధ పంచమి రోజున శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశం కరాచార్యుల జయంతి సందర్భంగా పట్టణంలోని గౌరీ శంకర్ నగర్ లో వెలసి యున్న శ్రీ రమాదేవి సహిత సత్యనారాయణ స్వామి ఆలయం నందు బ్రా హ్మణ వటువులకు సామూహిక ఉపనయనం నిర్వహించనున్నట్లు బ్రాహ్మణ సేవా సంఘం వారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సామూహిక ఉపనయనంలో పాల్గొన దలచిన వారు ఈనెల 25వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు వివరాలకు చెప్పలి వెంకటేశ్వర్లు 9440422195, తంగి సత్యనారాయణ శర్మ 8328200697, బోయ లకుంట్ల సుబ్బ నరసయ్య 9581206080 నెంబర్లను సంప్రదించాలన్నారు

## రేషన్ బియ్యం పట్టివేత

పీలేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న సంఘటన శనివారం పీలేరు మండలం లో చోటు చేసుకుంది. కలకడకు చెందిన జోహర్ అలీ, అన్సారీ పీలేరు మం డలం శివరాంపురం గ్రామంలో ప్రజల నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఆటోలో తరలిస్తున్నారు. సమాచారం అందుకుని నిర్వహించి స్వాధీనం చేసుకు న్నామని పీలేరు. ఎస్ఐ లోకేశ్ తెలిపారు. పట్టుబడిన 650 కిలోల బియ్యం, ఆటోను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ వివరించారు.

## శ్రీ విద్యా కాలేజీ విద్యార్థుల జయకేతనం

ప్రొద్దుటూరు అర్బన్ , ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



శనివారం విడుద లైన ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ విద్యా కళాశాల విద్యార్థులు విజయభేరి మోగిం చారని కళాశాల డైరెక్ట ర్లు శ్రీకాంత్ కుమార్ రెడ్డి, రామమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ లో గణేష్, ముని చందన 466, రంగ హర్ష వర్ధన్, సుమయా సుల్తానా 465, జూనియర్ బైపీసీ విభాగంలో పవన్ కు మార్ 431, మైథిలి రెడ్డి 430, జాహ్నవి రెడ్డి 436, సీనియర్ ఎంపిసి విభా గంలో గీతాంజలి 991, తేజశ్విని 990, నస్రీన్ 988, ముస్కాన్, లిఖిత, నవల్ 987, సాహితీ, సనా, నాగ గాయత్రి 985, సీనియర్ బైపీసీ విభాగం లో నస్రిన్, రహమతున్నీసా, మూయిజ్ 981, సాధించారని వివరించారు. ఈ సందర్భంగా వారు అధ్యాపక సిబ్బందితో కలిసి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## వెల్లాలలో వైభవంగా హనుంత విజయోత్సవం

రాజుపాళెం,ఏప్రిల్12,ప్రభాతవార్త.

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో శనివారం శ్రీహనుంతవిజయో త్సవం సందర్భంగా భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలునిర్వహించారు.వేదపండితులు శ్రీమనుంతవిజయోత్సవ కార్యక్రమంలో హనుమాన్చాలీసా పఠించారు.సాయంత్రంవేళ భజనలు కీర్తనలు ఆలపిస్తూ శ్రీసంజీవరాయస్వామి ఒంటె వాహనం పైన మాడవీధుల్లో స్వామివారి ఊరేగిం పు కార్యక్రమంను నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఉత్సవకమిటి చేర్మేన్ జియల్.నారాయణరెడ్డి,బలరామిరెడ్డి,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని విమర్శించడం తగదు

రాయచోటి ఏప్రిల్ 12 ప్రభాతవార్త

రాష్ట్ర రవాణా, క్రీడా యువజన శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి ని మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి విమర్శించడం తగదని టిడిపి మండల నాయకులు కొండా భాస్కర్ రెడ్డి మాజీ మండల ఉపాధ్యక్షులు అన్నంపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొత్తపేటలోని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు రమేష్ కుమార్ రెడ్డి కంకర మిషన్ లో కంకర దొంగిలించాలని తమ నాయకుడి కుటుంబం విమర్శించడం సరికాద న్నారు. మీ కంకర మిషన్ లో విజిలెన్స్ అధికారులు తనిఖీ చేసి జరిమాను వేశారన్నారు టిడిపిలో ఎవరు తప్పు చేసిన చెట్లు తీసుకుంటారని విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. టిడిపి పార్టీలో 15 సంవత్సరాల పాటు పనిచేసిన ఆయన గురించి ప్రజలందరికీ తెలుసు అని అయినప్పటికీ టిడిపి పార్టీలో టికెట్ రాకపోవడం వలన వైసీపీ తీర్థం పుచ్చుకొని టిడిపి పై అభం డాలు వేయడం సరికాదన్నారు. తమ నాయకుడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షే మం అంటూ పయనిస్తున్నారన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు మేఘనాథ రెడ్డి, రఘునాథ పాల్గొన్నారు.



## రాయచోటిలో రాజకీయ దొంగలు పడ్డారు

రాయచోటి ఏప్రిల్ 12 ప్రభాతవార్త

రాయచోటిలో రాజకీయ దొంగలు పడ్డారని,తాను రోడ్డు నిర్మాణం కోసం నిల్వ ఉంచిన కంకరను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అనుచరులు రాత్రి సమ యాలలో జెసిపిలు,టిప్పర్లు పెట్టి అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని వాహ నాల నెంబర్లతో సహా వాహనాలను పోలీసులు అప్పగిస్తే ఒక గంట వ్యవధిలోనే ఆ వాహనాలను స్టేషన్ లో లేకుండా పంపించేశారని వైసీపీ రాష్ట్ర అధికార ప్ర తినిధి,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన రాయ చోటి పట్టణంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ టిప్పర్లు జెసిపిల ధర కంకణ అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని పోలీసులకు అప్పజెప్పిన వాహనాలను కూటమి నేతలు పలుకుబడిని ఉపయోగించి వాహ నాలను స్టేషన్ లో లేకుండా మాయం చేశారన్నారు. పోలీసులు ఎంతో కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సంపాదించుకున్నారని,పరిస్థితులు ఎప్పుడూ ఒకేలాగా ఉండవని,ప్రభుత్వాలు మారుతుంటాయని,ఒక పార్టీకి కొమ్ము కాస్తే సమాజంపై ప్రభావం పడుతుందని,సామాన్యుడి దోచుకొంటే ఎవ్వరు సమాధానం చెప్పుతా రన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి,వైసీపీ నేతలు రెడ్డయ్య యాదవ్,ఎస్.కె హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ







మదనపల్లెక్రైం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మదనపల్లె ప్రైవేట్ కళాశాలలో విద్యారు లు ప్రతిభచాటారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీ జ్ఞానాంబిక, క్రిష్ణారెడ్డి, వెంకటరెడ్డి సిద్ధార్థ, శ్రీమ దనపల్లె, శ్రీవికాస్ జూనియర్ కళాశాలల విద్యార్థు లు ప్రతిభ చాటారు. జ్ఞానాంబిక విద్యార్థి షేక్ సాజియా మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో 440 మార్కులు గాను 435 మార్కులతో స్టేట్ సెకండ్ హ్యాండ్ సాధించిందని కళాశాల కరస్పాం డెంట్ రాటకొండ గురు ప్రసాద్ తెలిపారు. శని వారం ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితా ల్లో జ్ఞానాంబిక విద్యార్థులు ఎంపీసీ విభాగంలో రెడ్డి సాయి దర్శన్ 985 మార్కులు సాధించగా, 984 మార్కులు సాధించాడు. బైపీసీ విభాగంలో షేక్ నజియా 977 మార్కులు, సాహో నా 1976 మార్కులు, సాధించారు. ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చిన్న, అధ్యాపకులను కరస్పాండెంట్ ప్రత్యేకంగా అభినందించారు.

**సత్తచాటిన వెంకటరెడ్డి సిద్దార్థ విద్యార్థులు**

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వెంకటరెడ్డి సిద్దార్థ విద్యార్థులు ప్రతిభచా టారు. శనివారం విడుదల చేసిన ఫలితాల్లో ఎం పీసీ విభాగంలో దేదీప్య సాయి 987 మార్కులు బైపీసీ విభాగంలో రోషిని సుహేల్ 986 మార్కు లు సాధించింది. మల్లికార్జున 985 మార్కులు, అ ల్మాస్ 984, బాలనాగ సుహాసిని 985 మార్కు లు, మిధున హరిహరన్ 984 మార్కులు, అస్మా 983 మార్కులు, నవ్య శ్రీ 982 మార్కులు, జ వహర్ ఫాతిమా 981 మార్కులు, గంగోత్రి, తన స్రీలు 980 మార్కులు సాధించారు. ప్రతిభ దాటిన విద్యార్థులను కరస్పాండెంట్ వెంకటరెడ్డి, డైరెక్టర్ హేమంత్, అధ్యాపకులు అభినందించారు.

**సత్తాచాటిన క్రిష్ణారెడ్డి కళాశాల విద్యార్థులు**

ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో క్రిష్ణారెడ్డి కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి టౌన్ ఫస్ట్ రావటం జరిగింది. శనివారం విడుదల చేసిన ప్రథమసంవత్సరం ఫలితాల్లో ఎం పీసీ విభాగంలో వెంకట సాయి దీపక్ 989 మా ర్కులు, బైపీసీ విభాగంలో హరిత 989 మా ర్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం జరి గిందని కరస్పాండెంట్ కృష్ణారెడ్డి తెలిపారు. జా హ్నవి 986 మార్కులు, సాయి సుదీక్ష 984 మా ర్కులు, సుఫియాన్ 984 మార్కులు, కావ్య శ్రీ 983 మార్కులు, స్పందన 979 మార్కులు సా ధించారు.

**మదనపల్లి జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ**

ఇంటర్ ఫలితాల్లో శ్రీ మదనపల్లి జూనియర్ కళా శాల విద్యార్థులు ప్రతిభ చాటారు. విడుదల చేసిన ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో అనిల్ కుమార్ 981 మార్కులు సాధించగా, మోనిక 980 మార్కులు, జ్ఞాన ప్రియ 980 మార్కులు, రెడ్డి లోకేష్ 980 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో అమృత నందిని 946 మార్కులు సాధించగా, నందిని 924 మార్కులు సాధించింది. ఎం ఇ సి విభాగం లో యక్షిత 979 మార్కులు, సీఈసీ విభాగంలో గురుచరణ్ 967 మార్కులు సాధించారు.

**శ్రీ వికాస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు**

ఇంటర్ ఫలితాల్లో మదనపల్లి శ్రీ వికాస్ జూని యర్ కళాశాల విద్యార్థులు ప్రతిపక్షం అయినట్లు కరస్పాండెంట్ శివకుమార్ తెలిపారు. శనివారం విడుదల చేసిన ఫలితాల్లో ఎస్ చేతన ఎంపీసీ వి భాగంలో 989 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించినట్లు తెలిపారు. బైపీసీ విభాగంలో స య్యద్ సోఫియా 971 మార్కులు సాధించగా, జూ నియర్ ఎంపీసీ విభాగంలో స్టానలెయ్ సెబాస్టియన్ 470 మార్కులు గాని 462 మార్కులు, బైపీసీ విభాగంలో లిఖిత శ్రీ 440 మార్కులు గాను 414 మార్కులు, ఎస్ అబు హురేరా 500 మార్కులకు గాను 469 మార్కులు సాధించినట్లు తెలిపారు. కళాశాలలో 40 మంది విద్యార్థులు 400 పైన మా ర్కులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. బైపీసీ విభాగంలో 400 పైన పదిమంది విద్యార్థు లు సాధించారన్నారు. తమ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులు, విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## కాలువలో పడి వికలాంగ యువకుడు మృతి

దువ్వూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఐ.బయనపల్లె గ్రామానికి చెందిన విడాకుల నరసిం హా రావు(27) ప్రమాదవశాత్తు కేసీ కాలువలో పడి మృతి చెందినట్లు బంధు వులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం గ్రామంలోని యువకులతో కలిసి సమీపంలోని కేసీ కాలువ వద్దకు వెళ్లాడు. నరసింహ రావుకు గతంలో రోడ్డు ప్రమాదం జరగడం వల్ల చేతులు పనిచేయని స్థితిలో ఉండేవాడు. అదే గ్రా మానికి చెందిన యువకులతో కలిసి కాలువ వద్దకు వెళ్లి కాలువ గుట్టపై కూ ర్చొని ఉన్నట్లు గుర్తించారు. అనంతరం కనిపించకపోవడంతో అక్కడే ఉన్న యువకులు సమీపంలోని కాలువ నీటిలో వెతికారు. వెతకగా నరసింహారావు మృతదేహం లభించింది. దీంతో అతని బంధువులకు సమాచారం అందజే యగా తండ్రి నరసింహులు దువ్వూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో తన కుమారుడు ప్రమాదవశాత్తు కాలువలో పడి మరణించినట్లు పేర్కొనగా ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 65బస్తాలు బియ్యం స్వాధీనం

దువ్వూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

దువ్వూరులోని అశోక్ నగర్ వీధిలో శుక్రవారం రాత్రి అక్రమంగా నిల్వ ఉంచిన 64బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇ లా ఉన్నాయి..కడప విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అలాగే ప్రొ ద్దుటూరు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున ఆధ్వర్యంలో దా డులు నిర్వహించారు. ఈ దాడులలో అశోక్నగర్ వీధిలోని నేలటూరు చిన్న రంగడు పాడుబడిన ఇంటి స్థలంలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బి య్యాన్ని గుర్తించారు. అక్కడ ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోతు రాజు మహాలింగంపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో 65బస్తాల బియ్యం ఉండగా 3730కేజీలు ఉన్నట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు లక్షా 71వేలు ఉంటుందని తెలిపారు. అధికారుల పంచనామా మేరకు దువ్వూరు పోలీసులు మహా లింగంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలి పారు. శుక్రవారం దువ్వూరు మండలంలోని కానగూడూరు, దువ్వూరు, దు వ్వూరుకు సమీపంలోని వాసుదేవపురం గ్రామంలో ఒకేసారి విజిలెన్స్, ఎన్ ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించి సుమారు 120బస్తాలు స్వా ధీనం చేసుకోవడం విశేషం.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా సాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

పెనగలూరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ ప్రతిభని కనబరిచారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో బి వినయ్ సీఈసీ 426/500, జి శైలజ బైపీసీ 403/440, జి వనిత ఎంపీసీ 313/470 మార్కుల సాధించగా, ఇంటర్ రెండవ సంవత్సరంలో బి గంగా భవాని సీఈసీ 839/1000, ఆర్ లక్ష్మీప్రసన్న బైపీసీ 753/1000, ఆర్ ఈశ్వర్ చంద్ర ఎంపీసీ 964/1000, జీ.వి. ఇందు వర్షిత ఎంపీసీ 950 /1000 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచి వాళ్ళ స్కూల్ కి మంచి పేరు తీసుకొచ్చారు అని మోడల్ స్కూల్ అధ్యాపకురాలు సహజ బ్లేస్సీ ఆనం దాన్ని తెలిజేశారు.







## ఇంటర్ ఫలితాల్లో తపస్య తటస్థ పలితాలు



పులివెందుల,ఏప్రిల్12,ప్రభాత వార్త:

పులివెందుల పట్టణంలోని తపస్య ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తటస్ట ఫలితాలను సాధించారు. కళాశాల స్థాపించిన రెండవ ఏడాది ఉత్తమ ఫలితాలను సాధించి పులివెందుల పట్టణ దుర్వాసులను అబ్బురపరిచింది. దశాబ్దాల అనుభవం ఉన్న కళాశాల లతో పోటీపడి ఉత్తమ ఫలితాలు సాధించి శభాష్ అని పలువురి నుంచి తపస్య జూనియర్ కళాశాల ప్రశంసలను పొందుతున్నది. ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగం నందు వి. జ్యోత్స్న 983/1000 , జే.శ్వేత 950 , డి. తహసిన్ 944/1000, ఎన్. మహాలక్ష్మీ 929/1000, వై. సాయి విగ్నేష్ రెడ్డి 918/1000, కె.జేస్మిత 916/1000 మార్కులు సాధిం చారు. అలాగే ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ విభాగం నందు కే. ఉత్రేక్ష 460/470 , జి. భవ్య శ్రీ 448/470, టి. యోగ మునిందర్ రెడ్డి 412/470, టీ తారక నరసింహారెడ్డి 411/470, ఎమ్ .వెంకట సుదర్శన్ 410/470, ఎమ్ గంగాలలిత 406/470, కే దివ్యశ్రీ మరియు ఏ తేజశ్రీ సాయి 402/470 మార్కులు సాధించారు. విద్యార్థులు ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ బి రవిశంకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సుద ర్శన్ రెడ్డిలో,అధ్యాపక బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## రాజు పూర్వ విద్యార్థి కీర్తి కి రాష్ట్ర సాయి ర్యాంక్

రాజంపేట అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవా ర్త



రాజంపేట రాజు విద్యాసంస్థల పూర్వ విద్యార్థి కుప్పా కీర్తికి ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ లభించింది. తిరుపతి ఆకాష్ లో చదువుతున్న కీర్తి కి ఎంపీసీ విభాగంలో 460 మార్కులు వచ్చాయి. టెన్త్ లో కూడా కీర్తి 589 మార్కులు సాధించి టాపర్గా నిలిచింది. తమ పూర్వ విద్యార్థికి రాష్ట్ర స్థాయి ర్యాంక్ రావడం పట్ల రాజంపేట రాజు విద్యాసంస్థల సీఈఓ రఘురామరాజు హర్షం వ్యక్తం చేశారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష 21 కి వాయిదా

పెనగలూరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త



12.04.2025. పెనగలూరు మండల పరిధిలో ఉన్నటు వంటి ఏపీ మోడల్ స్కూల్ లో 6 వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 20 వ తేదీ జరగాల్సి ఉంది, కాగా ఈ పరీక్షని మరుసటి రోజు అయిన 21.04.2025 తేదీన జరుపుతామని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సహజ బ్లేస్సీ తెలిపారు.

## తిరుమల పవిత్రను దెబ్బతీసేందుకు వైకాపా కుట్ర

మదనపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



తిరుమల పవిత్రను దెబ్బతీసేందుకు వైకాపా కుట్రలు పన్నుతోందని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్ తెలిపారు. శనివారం నిమ్మనపల్లె సర్కిల్ నందు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా టిటిడిపై భూమన కరుణాకర్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, మత విద్వేశాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గోసంరక్షణ శాలపై తిరుమల-తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు గోవుల సంరక్షణకు క్రమం తప్పకుండా సమీక్షించడం జరుగుతుందన్నారు. గత వైకాపా పాలనలోనే టిటిడిలో అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజన్న, ప్రతాప్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

మదనపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

భావితర ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి తెలిపారు. శనివారం పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో రీచర్చ్ అండ్ డెవలప్‌మెంటు సెల్ నిర్వహించిన జాతీయ స్థాయి టెక్నికల్ ప్రాజెక్టు ఎక్పో-2025లో ఆవిష్కరణ, సృజనాత్మకత, సాంకేతిక ప్రతిభ ప్రదర్శన ఆవిష్కృమైంది. యువ ఇంజనీర్లు, శాస్త్రవేత్తలలో ఆచరానాత్మక అభ్యాసం పై తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేసినందుకు ఈవెంట్ కన్వీనర్ డాక్టర్ బి.గంగాధర్‌రెడ్డి, డీన్‌లు, విభాగాదిపతులు, ప్యాకల్టీ, కో ఆర్డినేటర్లను అభినందించారు.

## ఇంటర్‌లో కస్తూరిబా పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



ఇంటర్‌మీడియట్ పరీక్షా ఫలితాల్లో ముదివేడు వద్ద ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వందశాతం ఫలితాలు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. ఈ పాఠశాలకు చెందిన ఎన్,హర్షిత 1000లకు గానూ 960 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచింది. భానుమతి 944మార్కులు, నందిని 929 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఇంటర్‌లో 33మందిక గానూ 31 మంది ఉత్తీర్ణత సాధించి 94శాతం ఫలితాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ రఫియాపర్వీన్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 500మార్కులకు 488మార్కులు దీపిక సాధించింది. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులు, ప్రిన్సిపాల్‌ను ఎంఈఓ ద్వారకనాథ్, ఎంఈఓ-2 శ్రీనివాసులు, స్కూల్ కమిటీ ఛైర్మెన్‌ను, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## పరిశోధన పత్రాలు సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి

కురబలకోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



అంగళ్ళు సమీపంలోని విశ్వం కళాశాలలో రెండు రోజులు పాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ఈ ముగింపు సదస్సుకు ప్రముఖ విద్యావేత్తలు హాజరైనారు. ముఖ్య అతిథి మద్యప్రదేశ్‌నందు హర్సింగ్‌గౌడ యూనివర్శిటికి చెందిన డిపార్ట్‌మెంటు ఎకనామిక్స్ డాక్టర్ వెంకటమునిరెడ్డి మాట్లాడుతూ పరిశోధన పత్రాలు ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలోనే కాకుండా మేనేజ్‌మెంటు స్టడీస్‌లో కూడా ప్రముఖ అంశాలకు దీటుగా ఉంటాయని తెలిపారు. తిరుపతికి చెందిన శ్రీవేంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజ్‌కు చెందిన ప్రొపెసర్ గౌతమి మాట్లాడుతూ ఈ పరిశోధన పత్రాలు సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి, జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు విద్యావేత్తలు, పరిశోదకులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో విద్యార్థునిల ప్రతిభ

తొండూరు ఏప్రిల్ 12 (ప్రభాతవార్త):



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థినిలు చక్కటి ప్రతిభను చాటారు. మొదటి సంవత్సరం చదువుతున్న 43 మంది విద్యార్థులలో 38 మంది పాసై 88.37 తో ఎంపీసీ గ్రూప్ నందు గి.పావని 435/470, బైపీసీ గ్రూపు నందు . లావణ్య 388/440, సీఈసీ గ్రూప్ నందు తీ. జగదీశ్వరి 384/500, అలాగే రెండవ సంవత్సర ఫలితాలలో 47 మంది విద్యార్థులకు 44 మంది పాసై 93.62 పాసై ఎంపీసీ ప్రథమ స్థానంలో శీ. రేవతి 953/1000, బైపీసీలోవి.పూజిత857/1000,సిఇసి లో దీ. రూమా 858/1000, ఇలా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలో చదివి మంచి మార్కులు సంపాదించి ఇటు తల్లిదండ్రులకు అటు కళాశాల యాజమాన్యానికి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కొనియాడారు.

## నవదాన్యాలసాగు భూమికి ఎంతో ప్రయోజనకరం

సుండుపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పొలిమేరపల్లి యూనిట్ లో రైతులు కిట్టు కు పదేండు కేజీల వంతున ఇరవై కిట్టులును తయారు చేయడం జరిగిందని ఆ యూనిట్ లో పని చేసే బి రాజు నాయక్ తెలియజేశాడు. ఈ సందర్బంగా మండలమాస్టర్ ట్రైనర్ వై. రామాంజనేయులు మాట్లాడుతూ పియండిఎస్ విధానంలో నవ దాన్యాలు వేయడం వలన భూమి సారవంతం అవ్వడం మే గాక సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందుతాయని భూమిలో కలుపు రాకుండా నివారించవచ్చునని, భూమి కోతకు గురి కాకుండా కాపాడు కోవచ్చునని, అందువల్ల ప్రతి రైతు తమ పొలం లో పంట వేయక ముందు ఇరవై నుండి ముప్పై రకాల విత్తనాలు ను భూమి లో వేసుకోవాలని, తద్వారా భూమిలో వాన పాములు, పోషకాలు పెంచుకోవచ్చు నని వివరించారు. ఇందులో ఎస్. వెంకటయ్య, బి. రాజు నాయక్, ఎల్‌టుఎన్‌యఫ్‌లు, ఐసీఆర్‌లు సుమలత, అమరావతి, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు.

తంబళ్లపల్లె ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ ఫలితాలలో తంబళ్లపల్లె విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఎంఈఓ త్యాగరాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అమరేంద్ర కుమార్ లు తెలిపారు. మోడల్ స్కూల్లో ఇంటర్ సీనియర్ విద్యార్థులు 97 , జూనియర్ 88 , జూనియర్ కాలేజీలో సీనియర్ ఇంటర్ 92 , జూనియర్ 72 , కస్తూరిబాలో సీనియర్ 100 , జూనియర్ 99 తో ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతిభ కనపరచడంపై ఎంఈఓ త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, అమరేంద్ర కుమార్, కస్తూరిబా ఇంచార్జ్ సుమతి లు అధ్యాపక బృందం తో పాటు విద్యార్థులను అభినందించారు.

## బిజెపిని బలోపేతం చేయండి

పెద్దమండెం ఏప్రిల్ 12 ప్రభాతవార్త



బిజెపిని బలోపేతం చేయాలని శనివారం మాజీ మంత్రి సాయి ప్రతాప్ అల్లుడు సాయి లోకేష్ పెద్ద మండలంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు వచ్చే సమస్త గత ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు మండలంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికినే సమస్యలు చాలావరకు పరిష్కారం కాలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు వచ్చే ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి మండల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో టాపర్ కస్తూరిబా పాఠశాల

పెద్దమండెం ఏప్రిల్ 12 ప్రభాతవార్త

మండలంలోని ఆదర్శ పాఠశాల కంచర్ల జూనియర్ కళాశాల కేజీబీవీ పాఠశాలల్లో మొదటి స్థానంలో కేజీబీవీ ఇంటర్ రెండవ సంవత్సరంలో టాపర్ రిషిత 969 మార్కులతో మొదటి స్థానంలో మండలంలో నిలిచింది రెండవ స్థానం ఆదర్శ పాఠశాల శిరీష 966 మార్కులతో టాపర్లుగా ఉన్నారు ఆదర్శ పాఠశాలలో బైపిసి మామా జిగ్ని 953 మోనిక సీఈసీ 853 మార్కులతో మొదటి స్థానంలో ఉన్నారు ఫస్ట్ ఇయర్లో 94 సెకండ్ ఇయర్లో 81 శాతం ఉత్తీర్ణత పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామానుజుల నాయక్ తెలిపారు అలాగే కస్తూరిబా ఫస్టియర్ 84 సెకండ్ ఇయర్ 96 అలాగే కనిచర్ల జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ 67 సెకండ్ ఇయర్ 90 ఉత్తీర్ణత సాధించారు ఎంపీసీ రెడ్డి శిరీష 422 మార్కులు రోషిని 957 మార్కులతో మొదటి స్థానంలో ఉన్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు దీంతో అధిక శాతంలో విద్యార్థులు ఉత్తర సాధించి కళాశాలలకు మంచి గుర్తింపు తెచ్చినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ను తెలిపారు.

## టిడిపికి భవిష్యత్తులో కెఎస్ఎస్‌లే రథసారథులు

తంబళ్లపల్లె ఏప్రిల్ 12 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తులో కుటుంబ సాధికారిక సభ్యులు రథసారదులై ప్రజా సమస్యల పరిష్కారం తోపాటు పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి కోరారు. శనివారం ఆయన తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు కె ఎస్ ఎస్ సభ్యుల ఎంపిక తో పాటు వారికి పలు సలహాలు, సూచనలు చేశారు. రాష్ట్రం స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చి దిద్దడానికి కే ఎస్ ఎస్ సభ్యులే కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకురాలు సిద్ధమ్మ, చెరువుల సంఘం ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి, బీసీ నాయకుడు శివరాం, యువనేత జగదీష్, గోపి దీన్ని శ్రీనివాసులు, మల్లికార్జున, శివన్న, రాజశేఖర్, టిడిపి యువ నాయకులు పాల్గొన్నారు.

## గౌతమ్ విద్యార్థుల ప్రభంజనం



బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

2025 వ సంవత్సరం మార్చి నెలలో జరిగిన ఇంటర్ పరీక్షల కు సంబంధించి శనివారం వెలువడిన ఫలితాలలో బద్వేల్ గౌతమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు టౌన్ ఫస్ట్ మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించారు. ఇందులో భాగంగా సీనియర్ ఇంటర్ నందు.. సాయి బృంద 987, సాయిరాం 986, పూర్ణ శ్రీ సాయి 985 వంటి వారు టౌన్ టాప్ మార్కులతో పాటు గా...27 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ నందు రషీద్ 464 మార్కులతో టౌన్ ఫస్ట్ , ప్రవల్లిక మరియు చక్రధర్ టౌన్ సెకండ్463 మార్కుల తో టౌన్ సెకండ్ రాగా, 462 మార్కుల తో రిజ్వానా, ఆర్షియా టౌన్ థర్డ్, 461 మార్కుల తో అభినయ్ టౌన్ ఫోర్త్, అలాగే 460 మార్కుల తో బాలాజీ టౌన్ 5వ స్థానంలో నిలిచినట్లు రవి కుమార్ రెడ్డి మరియు కరెస్పాండెంట్ పంగా సౌజన్య లక్ష్మిలు తెలిపారు. వీరి తో పాటు 26 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మరియు అధ్యాపక బృందాన్ని వారు అభినందించారు

## ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థినిలకు ద్వితీయ సంవత్సర విద్యార్థినిలు ఏడ్కోలు సభను ఘనంగా నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యక్రమున్ని అన్ని విదాన సంస్థల్లో ప్రతి సంవత్సరం నిర్వహించడం మన సాంప్రదాయం అని తెలియచేశారు. కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రా రెడ్డి, కోడైరెక్టర్ శైలూష, డిప్లొమా ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు కోటేశ్వర రావు, జాబీర్, ఆలీ, విజయమ్మ, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థుల ఆణిముత్యాలు

రామసముద్రం ఏప్రిల్ 12 ప్రభాతవార్త

మండలంలోని ఏపీ మోడల్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజి, కస్తూరిబా గాంధీ పాఠశాలలో ని విద్యార్థులుఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం. కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ఇంటర్మీడియట్‌లో పేద, సామాన్య కుటుంబాల పిల్లలు సగర్వంగా తలెత్తుకునే రీతిలో మార్కులు సాధించారు. ఒకప్పుడు ప్రభుత్వ కళాశాలల్లో చదివే పిల్లలు పాసైతే చాలు అనుకునేవారు. నేడు ఆ పరిస్థితి మారిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించి, మౌలిక వసతులు కల్పించడంతో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఆదర్శ జూనియర్ కాలేజ్ విద్యార్థులు సుస్మిత 960/1000 హిమశ్రీ 950/1000 ఉదయ్ కిరణ్ 948/1000 ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో చదివిన సిఇసి గ్రూపుకు చెందిన విద్యార్థి ఉస్మాన్ సి ఇ సి 811/1000 మొదటి సంవత్సరం ఫలితాల్లో చెందిన గీత ఎంపీసీ 448/470,జి ధరణి బై పీసీ 368/440, ఎంపీసీ గ్రూపుకు చెందిన అత్యుత్తమ మార్కులు సాధించి అందరి మన్ననలు పొందుతున్నారు.ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామినాయక్, మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు, కస్తూరిభా గాంధీ ప్రిన్సిపాల్ మస్తాన్ భీ విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన విద్యార్థులకు మండల ప్రజానాయకులు ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



రాజంపేట మండలంలోని ఎగువ బస్సు నాయుడు గారి పల్లి లో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం హనుమాన్ జయంతి మరియు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆకు పూజ, వడమాల పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు అప్పలాచారి రుక్మిణి స్వామి ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు భక్తులు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి హనుమాన్ చాలీసా పాటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సంకటాలు తొలగించే హనుమంతుడు జయంతి పూజల్లో పాల్గొంటే సంకటాలు తొలుగుతాయని తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాద వినియోగం జరిగింది.

## కస్తూరిభాగాంధీ పాఠశాల ఆణిముత్యాలు

రామసముద్రం ఏప్రిల్.12 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ ఫలితాలలో రామసముద్రం కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని ప్రిన్సిపాల్ మస్తాన్ బీ తెలియజేశారు. ద్వితీయ సంవత్సరం సిఇసి గ్రూపులో 25 మంది విద్యార్థులు పరీక్షలో రాయగా 23 మంది పాసై 92 ఉత్తీర్ణత సాధించగా ప్రథమ సంవత్సరం సీఈసీ గ్రూపులో 25మంది విద్యార్థులు పరీక్ష రాయగా 21 మంది విద్యార్థులు పాసై 86 ఉత్తీర్ణత సాధించారు.

## శ్రీ సాయి చైతన్య కళాశాల ప్రభంజనం

పులివెందుల,ఏప్రిల్12,ప్రభాత వార్త:



పట్టణంలోని శ్రీ సాయి చైతన్య జూనియర్ కలశాల శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించింది. ప్రథమ సంవత్సరం ఇంటర్ ఎంపీసీ నందు 462/470 మార్కులతో బి అభిషేక్ రెడ్డి బైపీసీ నందు ఎం సాహితీ 429/440, సిఇసి నందు 448/500 మార్కులతో ఏ దక్ష అక్షయ రెడ్డి కళాశాలలో ప్రథమ స్థానం సాధించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నుండి 963/1000 మార్కులతో వి హర్షిత, బైపిసి నుండి 981/1000 మార్కులతో ఎస్ హరీష్ కుమార్ రెడ్డి, సిఇసి నందు ఎస్. ఫయాజ్ 864/1000 మార్కులు ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సహ వ్యవస్థాపకురాలు నీరాజారెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులకు అసాధారణమైన కోచింగ్ ని నిరంతరం అందిస్తూ అద్భుతమైన కోచింగ్ ఫలితాలను సాధించామని అన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

మదనపల్లి క్రైమ్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త.

అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన శనివారం మదనపల్లిలో చోటుచేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలో చంద్ర కాలనీలో నివాసం ఉన్న రెడ్డప్ప భార్య గంగులమ్మ (70) గాజులు, బొమ్మల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. గంగులమ్మ మనవడికి ఆరోగ్యం సరిలేక తిరుపతి ఆస్పందన చికిత్సలు పొందుతుండటంతో శనివారం ఉదయం గంగులమ్మ తిరుపతికి బయలుదేరింది. ఇంటి వద్ద అదే ప్రాంతానికి చెందిన ఆటోలు బస్టాండ్కు తీసుకెళ్లాలని ఆటో డ్రైవర్ని కోరింది. ఆటో డ్రైవర్ ఆమెను బస్టాండ్ తీసుకెళ్లకుండా నిమ్మనపల్లి రోడ్డు వైపు తీసుకెళ్లాడు. రామాచార్లపల్లి సమీపంలో గంగులమ్మ మృతి చెందింది. ఆటో ప్రమాదంకు గురి కావడంతోగంగులమ్మ మృతి చెందారని ఆటో డ్రైవర్ చెప్పడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆటోకు కానీ డ్రైవర్‌కు కానీ ఎలాంటి గాయాలు కాకపోవడం గంగులమ్మ మృతిపై అనేక అనుమానాలకు తావిస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, గంగులమ్మ వద్ద తిరుపతి వెళ్లడానికి దాదాపు రెండు లక్షల రూపాయల నగదు ఉన్నట్లు తెలిసింది. ఆటో డ్రైవర్ ఆ నగదు కోసమే గంగులమ్మను హత్య చేసి ఉండవచ్చనే అనుమానాలు బలపడుతున్నాయి. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంగులమ్మ మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం జిల్లా ఆసుపత్రి మార్చిరికి తరలించారు.

## తేనెబండ అడవిలో మహిళ మృతదేహం

కురబలకోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కురబలకోట రైల్వేస్టేషన్ సమీపంలోని తేనెబండ అటవీ ప్రాంతంలో మహిళ మృతదేహం కలకలం రేపింది. మహిళ చెట్లపొదల్లో చెట్టుకు ఉరికి వేలాడుతు కుళ్ళిపోయిన దుస్థితిలో ఉంది. స్థానికులు గుర్తించి ముదివేడు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం దుర్వాసన వెలబడుతోంది. కురబలకోట మండలం ఎర్రబల్లిగ్రామం సింగన్నగారిపల్లెకు చెందిన ఈశ్వరమ్మ(70) మహిళగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈమెకు ఐదు గురు కుమారెలు, భర్త మృతి చెందారు. దీంతో మనస్థాపం చెందిన మహిళ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పించా బెరాక చర్చిలో 7వ వార్షికోత్సవ వేడుకలు

సుండుపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ముదుంపాడు పించా నందు బెరాక ప్రార్ధన మందిరంలో 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా దైవ సేవకుడు నిరంజన్ కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దైవ సేవకుడు జైయ కుమార్ ఏసుక్రీస్తు గురించి ఆయన చేసిన సేవా కార్యక్రమాల గురించి భక్తులందరికీ తెలియజేయడం జరిగింది. భక్తులందరూ ప్రార్థనలు పాటలతో ఏసుక్రీస్తును కొనియాడారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లాల్లో దైవ సేవకులు అందరూ హాజరు కావడం జరిగింది

## ఉచిత మంచినీటి చలివేంద్రం ప్రారంభం

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



పట్టణ టీబి రోడ్డు నందు మోనిక రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఛైర్మెన్ జేష్టది రవి కుమార్ ఆధ్వర్యంలో బాషోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, దైవజనులు సాల్మన్ బాబు శనివారం ఉచిత మంచి నీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలకి మంచినీరు,మజ్జిగని అందజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు చక్కగా వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జ్యేష్టది రవికుమార్ మాట్లాడుతూ గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాలను ఎన్నో చేసామని ముఖ్యంగా పేద విద్యార్థులకు పుస్తకాల సంబంధించి మేము సహాయం చేస్తామని అలాంటివారు ఉంటే మమ్మల్ని కలవచ్చున్నారు.

## మంచినీటి చలివేంద్రం ప్రారంభం

బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



రైజింగ్ సన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో శ్రీ డివిఎస్ ఆర్ కృష్ణ అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బద్వేల్. వారి చేతుల మీదుగా ఈరోజు బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసర నిమిత్తం మున్సిపల్ ఆఫీసుకు వచ్చేటువంటి ప్రజలకు గాని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చేటువంటి రోగులకు గాని అందుబాటులో చల్లని మినరల్ వాటర్ ను అందించడం మంచి సంతృప్తికరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గంజికుంట భాస్కర్, మాలే శివరాం రెడ్డి, గంధం నరసయ్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది భాస్కర్, కోర్టు సిబ్బంది జరార్డ్, ప్రసాద్. సంఘ సేవకులు పిడతల. రవికుమార్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీనివాస కాలేజీ విజయభేరి

కలికిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

గత నెల జరిగిన ఇంటర్ పరీక్షల ఫలితాలలో స్థానిక శ్రీనివాస జూనియర్ కాలేజీ విద్యార్థులు 80% ఉత్తీర్ణత సాధించి విజయభేరి మోగించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీసీ విభాగంలో నితీష్‌కుమార్‌రెడ్డి 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించాడు. పవన్ తేజ్ 462 మార్కులు సాధించి 6వ ర్యాంకును సాధించగా మరో నలుగురు విద్యార్థులు 460 మార్కులతో 8వ రన్యాంకు సాధించారు. బైపీసీలో షబానా 440 మార్కులకు గాను 422 మార్కులతో ప్రథమ స్థానం, హేలముంబీన్ 418 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. సీఈసీ విభాగంలో తేజస్విని 500 మార్కులతో 476 మార్కులు సాధించి ప్రథమ స్థానం సాధించగా సల్మ 474 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో 89శాతం ఉత్తీర్ణతతో 156 మంది డిస్టింక్షన్ ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీలో హాసిని 1000/985 మార్కులతో ప్రథమ, మెహతీఆజ్ 982 ద్వితీయ స్థానంలో నిలవగా మొత్తం 34 మంది 900 మార్కులకు పైగా సాధించారన్నారు. బైపీసీలో ఆసిఫ్ 1000/985 మార్కులతో ప్రథమ, దివ్య971 ద్వితీయ స్థానం సాధించగా మొత్తం 14 మందికి 900 మార్కులు సాధించారు.

## పిల్లలు ఈత సరదా తీర్చడాని వెళ్లి తండ్రి మృతి

పీలేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



పిల్లల ఈత సరదా తీర్చడానికి వెళ్లిన తండ్రి మృత్యువాత పడిన సంఘటన శనివారం పీలేరు మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ లోకేశ్ కథనం మేరకు పీలేరుకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నందకుమార్(45) తన ఇద్దరు పిల్లల యోజిత్(15), దీపిక(12) తీసుకుని ఈత నేర్పడానికి బోడుమల్లువాపల్లె సమీపంలోని పింఛా నది వద్దకు వెళ్లారు. అక్కడ చెక్ డ్యాంలో ఇద్దరి పిల్లలను ఈత కొట్టించే క్రమంలో ఊబిలో చిక్కుకుని నీటిలో మునిగి పోయాడు. ఇలా మునిగిన తన తండ్రి ఎంత సేపటికీ బయటకు రాకపోవడంతో భయపడిపోయిన పిల్లలు గట్టిగా కేకలు వేశారు. అక్కడే ఈత కొడుతున్న యువకులు వచ్చి నీటిలో మునిగిన నందకుమార్ ను వెలికి తీశారు. అప్పటికే. ఆయన మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నందకుమార్ కు భార్య స్వర్ణలత పీలేరు. ఐసీడీఎస్ ప్రాజెక్టులో పర్యవేక్షకురాలుగా విధులు నిర్వహిస్తోంది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో మృతుడి భార్య, పిల్లల రోధనలు చూపరులను సైతం కంటతడి పెట్టించాయి.

## రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్‌కు ఘన సన్మానం

లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 12, ప్రభాతవార్త



రాష్ట్ర ఎన్జీవో ఉపాధ్యక్షుడు వై. ప్రసాద్ యాదవ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా ప్రమోషన్‌పై ముద్దనూరుకు బదిలీన సందర్భంగా శనివారం లక్కిరెడ్డిపల్లి మానవతా సభ్యులు ఛైర్మెన్ ఏ ఎస్ బాలసుబ్రహ్మణ్యం, కో ఛైర్మెన్, కన్వీనర్ అరె శివయ్య, జిల్లా మానవతా సభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి, లు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్బంగా లక్కిరెడ్డిపల్లె మానవతా స్వచ్ఛంద సేవా సంస్థలు కొనసాగుతూ ఎంతోమందికి సేవలందించిన ప్రసాదును మానవత్ సభ్యులు కొనియాడారు ఈ కార్యక్రమంలో మానవతా మండల సభ్యులు సభ్యులు రవి శంకర్, శ్రీను, రామాంజులు, లక్కిరెడ్డి పల్లె తాలూకా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు బలరామా రాజు,చరణ్, లక్ష్మీపతి, విశ్వనాధ్, రమణ, రాయచోటి ఛైర్మెన్ శివ గంగిరెడ్డి, వెంకట్రామి రెడ్డి(బాబు), ఖలీల్,తదితరులు పాల్గొన్నారు.

## టాపర్‌గా నిలిచిన పీలేరు శ్రీ చైతన్య విద్యార్థులు

పీలేరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



2005 మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో పీలేరు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు టౌన్ టాపర్లుగా నిలిచారని కళాశాల కరస్పాండెంట్ ఆర్. సుధానందరెడ్డి మరియు ప్రిన్సిపాల్ కె. నానార్జున రెడ్డి తెలిపారు. శనివారం విడుదలైన ఫలితాల్లో పీలేరు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో ఎస్. యాస్మిన్ 1000/988 మార్కులతో టౌన్ టాపర్ గా నిలిచారు. అలాగే ఎల్. పూజిత 980, బి. రెడ్డిలక్ష్మి 979 మార్కులు సాధించారు. బైపిసి గ్రూప్ లో ఎం. రూపిక, జి ఈషా 973 మార్కులతో టౌన్ టాపర్లుగా నిలిచారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ విధానం రెడ్డి, ప్రిన్సిపాల్ నాగార్జున రెడ్డి, డైరెక్టర్లు జనార్ధన రెడ్డి, చంద్రశేఖర్, లోకేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు అభినందించారు.

## పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పుట్టా

బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



భూత భవిష్యత్ వర్తమాన కాల జ్ఞానం ద్వారా జరిగేది, జరగబోయేది, జనులకు జాగృతి పరచిన గొప్ప మహనీయుడు,శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మే 04 నుంచి 09 వ తేదీ వరకు జరుగు ఆరాధన గురు పూజా మహోత్సవాలకు, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్వగృహం నందు ఆహ్వాన పత్రిక అందించిన అనంతరం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, పిట్ పర్సన్ శంకర్ బాలాజీ, పూర్వపు మఠాధిపతి కుమారుడు వెంకటాద్రి స్వామి, శనివారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు పూజ శివయ్యయాదవ్‌తో సహా పలువురు పాల్గొన్నారు.

## మదనపల్లి డీఎస్పీగా మహేంద్ర బాధ్యతల స్వీకరణ

మదనపల్లిక్రైమ్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త.

మదనపల్లి డిఎస్పీగా ఎస్. మహేంద్ర శనివారం బాధ్యతలు స్వీకరించారు. మదనపల్లి డీఎస్పీగా పనిచేసిన కొండయ్య తిరుపతి సీఐడికి బదిలీ అయ్యారు. దీంతో గ్రహండ్స్ డీఎస్పీగా ఉన్న మహేంద్రను మదనపల్లి డిఎస్పీగా బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీఎస్పీ మహేంద్ర మీడియాతో మాట్లాడుతూ మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేరాలను అరికట్టడానికి నిఘ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామన్నారు. ప్రజల సహకారంతో శాంతియుతమైన వాతావరణాన్ని నెలకొల్పడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన డీఎస్పీకి పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## బ్రహ్మన్న లేని లోటు తీరనది..

వాల్మీకిపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



నల్లారి కుటుంబానికి ఎంతో ఆత్మీయులు, వాల్మీకి పురం పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు చింతల బ్రహ్మపుత్రారెడ్డి (73) గత కొద్దిరోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డిలు హైదరాబాద్ నుండి శనివారం వాల్మీకిపురంకు చేరుకున్నారు. బ్రహ్మపుత్రారెడ్డి మృతదేహానికి నల్లారి సోదరులు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో నియోజకవర్గం సీనియర్ నాయకులు కంభం నిరంజన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ చంద్రమోళి, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్ష లు పులి నరేంద్రరెడ్డి, నాయకులు రాజేంద్రాచారి, గాంధీపేట రమణ, కోసూరి పీవీ నారాయణ, మురళి, కువైట్ బాబు, సయ్యద్ బాషా, డిష్ బ్రదర్స్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్లో మెరుగైన ఫలితాలు

వాల్మీకిపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాలలో పీవీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఉమాఆమరేశ్వరి పేర్కొన్నారు. కళాశాలకు చెందిన బైపీసీ విద్యార్థిని వెయ్యి మార్కులకు గాను 950 మార్కులు సాధించి టాపర్గా నిలిచింది. కళాశాలకు సంబంధించి 74శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలన్నారు. అలాగే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 24మంది బాలికలకు గాను 18మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన తేజస్విని

కలికిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కలికిరి మేజర్ పంచాయతీ సత్తాపురం చెందిన పాత్రికేయుడు నాగరాజు కుమార్తె కలికిరి శ్రీనివాస జూనియర్ కళాశాలలో ఇంటర్ సీఈసీ చదువుతోంది. శనివారం విడుదలైన ఫలితాలలో 500 మార్కులకు గాను 476 మార్కులు సాధించి తల్లిదండ్రుల కష్టానికి న్యాయం చేసి కలికిరి మండల టాపర్‌గా నిలిచారు. దీంతో ఆ విద్యార్థినిని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

# లైంగిక ఉద్దేశ్యం లేని పెదవుల స్పర్శను నేరంగా పరిణించలేం

(ఢిల్లీ హైకోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**

లైంగిక వేధింపుల నుంచి బాలలను రక్షించే ఫోక్సో చట్టం నిబంధనల మేరకు లైంగిక ఉద్దేశ్యం లేని పెదవుల స్పర్శను నేరంగా పరిగణించలేమని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. శరీరాన్ని తాకడం, మైనరు బాధితురాలితో అంటి ముట్టనట్లుగా (సమీపంలో) నిద్రించడాన్ని లైంగిక దాడిగా పేర్కొంటూ ఫోక్సో చట్టం క్రింద విచారణ జరపలేమని ధర్మాసనం పేర్కొనింది. అయితే మహిళలకు భంగం కలిగించే విధంగా బలవంతపు చర్యలకు పాల్పడటం వంటి వాటిని ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్-354 క్రింద ఫోక్సో కేసును కొనసాగించవచ్చునని ధర్మాసనం పేర్కొనింది. మహిళల శరీర భాగాలను వారికి ఇష్టం లేకుండా తగిలినా సరే నేరమేనని ఐపిసి సెక్షన్-354 చెబుతోందని ధర్మాసనం పేర్కొంటూ ఈ సెక్షన్ ప్రకారం నిందితుడిపై కేసును కొనసాగించవచ్చని కూడా తెలుపుతూ ఫోక్సో కేసుల నమోదులో ట్రయల్ కోర్టులు సహేతుకంగా వ్యవహరించాలని, అస్పష్టమైన ఆదేశాలు ఇవ్వరాదని ధర్మాసనం అభిప్రాయపడింది. 12 ఏళ్ళ బాలిక పట్ల ఆమె సమీప బంధువైన ఓ వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ ఫోక్సో కేసు నమోదైంది. దీనిని సవాల్ చేస్తూ సదరు వ్యక్తి ఢిల్లీ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. అయితే బాలిక గౌరవానికి భంగకరంగా వ్యవహరించకపోవడం నిందితుడికి దురుద్దేశ్యాలు ఉన్నట్లుగా మెజిస్ట్రేట్, పోలీసులు ఇచ్చిన వాంగ్మూళంలో బాధితురాలు పేర్కొనకపోవడం వంటి కారణాలను పరిగణన లోనికి తీసుకొని ఫోక్సో సెక్షన్-10 ప్రకారం నమోదైన కేసును కొట్టివేస్తూ ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది.

## చాట్ జిపిటి అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం



**రాయచోటి ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా కేంద్రంలో రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రూపకల్పన చేసిన చాట్ జిపిటి అంశంపై కళాశాల అధ్యాపకుల కోసం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్. నంద్యాల కిషోర్ కుమార్ రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ చాట్ జిపిటి సహాయంతో సమస్యకు సులువుగా, వేగంగా కచ్చితత్వంతో కూడిన పరిష్కారం లభిస్తుందని వివరించారు. దీని ద్వారా వ్యాసరచన, ఇంటర్వ్యూల ప్రిపరేషన్, కోడింగ్ లో నైపుణ్యం, సృజనాత్మక రంగం, క్లాస్ నోట్స్ తయారీ వంటి విభిన్న రంగాల్లో చాట్ జిపిటి పరిష్కారం చూపగలదని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ కుమార్ ను కళాశాల యజమాన్యం సన్మానించి జ్ఞాపికను బహుకరించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన మంత్రి



**రాయచోటి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి 31 వ వార్షిక తిరుణాల మహోత్సవం సందర్భంగా శనివారం రాయచోటి పట్టణం, బొట్లచెరువు గ్రామంలో ఏర్పాటుచేసిన ఎడ్ల బండలాగుడు పోటీలను శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆంజనేయ స్వామిగుడిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ముఖ్య అతిథులకు అర్చక స్వాములు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎడ్లబండలాగుడు పోటీలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన బండలాగుడు పోటీలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాయచోటి మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రివర్యులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**



శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాజంపేట గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ కేతనం ఎగరవేశారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ విభాగంలో డి వైష్ణవి 962/1000, సి. వెంకట అనిల్ 955/1000, జూనియర్ ఎంపీసీ విభాగంలో సి. చరణ్ తేజ్ 460/470 మార్కులు సాధించారు. వీరిని కళాశాల చైర్మన్ సంబావు వెంకటరమణ అభినందించారు.

## రీజెన్సీ నలందా విద్యార్థుల జయభేరి



**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )**

రాజంపేట రీజెన్సీ నలందా విద్యాసంస్థల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో జయభేరి మోగించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను రీజెన్సీ నలందా విద్యా సంస్థల అధినేత డా!! జి న్ నాయుడు అభినందించారు. ప్రతి ఏడు రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియట్ ఫలితాలలో నలంద విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూనే వస్తున్నారన్నారు. మంచి ఫలితాలు సాధించినందుకు కళాశాల అధ్యాపకులను, సి ఎ ఓ గుడారు విజయ్ చందును, ప్రిన్సిపల్ సాదు సుబ్బారాయుడుని ఆయన అభినందించారు. భవిష్యత్తులో కళాశాలలో విద్యా ప్రమాణాల పెంపుకు మరింత కృషి చేసి రాష్ట్రంలోనే రీజెన్సీ నలందా విద్యాసంస్థలకు మంచి పేరు తేవాలన్నారు. మొదటి సంవత్సరము ఎంపీసీ విభాగం లో బి .శివ లక్ష్మి, జి నవ్య శ్రీలు 465/470, ఇద్రిజ్ 464/470 , బైపీసీ విభాగం లో రుక్సానా బేగం 431/440, సీపీసీ విభాగం లో కె దృతిక 471/500 దక్కించుకోగా, సెకండ్ ఇయర్ ఎంపీసీ విభాగం లో 987/1000, బైపీసీ విభాగం లో 988/1000 జే మల్లిక, టీ తేజస్వినిలు, సిఈసి విభాగం లో వి సంధ్య 975/1000 స్టేట్ ర్యాంక్ సంపాదించారన్నారని విద్యాసంస్థల సి ఎ ఓ గుడారు విజయ్ చందు, ప్రిన్సిపాల్ సాదు సుబ్బారాయుడులు తెలిపారు.

## నేడు విద్యుత్ సేవలకు అంతరాయం

**చిట్వేలి, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:**

విద్యుత్ మరమ్మత్తులు కారణంగా ఆదివారం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ చలపతి తెలిపారు. చిట్వేలి మండలంలోని తిమ్మయ్య గారి పల్లి, చిట్వేలి, పత్తిగుంట వారి పల్లి, బాకరాపురం, వెంకటరాజు పల్లి పరిధిలోని గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**బద్వేలు ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

పట్టణంలోని అబ్బరాతి వీధిలో శనివారం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు స్థానికులతో పాటు చుట్టుపక్కల వీధుల వారు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కళ్యాణ కార్యక్రమంలో భాగంగా స్వామివారి వైభవం గురించి అర్చకులు వివరించిన తీరు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణాన్ని తిలకించిన అనంతరం స్వామివారికి టెంకాయ కొట్టడంతో పాటు, చదివింపులు చదివించి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం, సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతుల ఉత్సవాలు



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మండలం కామనూరు గ్రామంలో శ్రీ చౌడేశ్వరి దేవి గుడి వద్ద శనివారం శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతుల ఉత్సవాలు ప్రారంభమయ్యాయని నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా ఆ నాలుగు గంటలకు విందు సేవ రాత్రి 12 గంటలకు జ్యోతుల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు కావున కుల బాంధవులు అమ్మవారి భక్తులు ఈ ఉత్సవాలకు హాజరై జయప్రదం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో బండారు సూర్యనారాయణ నంద్యాల రాఘవరెడ్డి గంజికుంట అంజి ఉమ్మడిశెట్టి సుబ్బన్న గాలి లక్ష్మీనారాయణ బుద్దేటి చలమయ్య శివ పాల్గొన్నారు.

## రమణీయం.. శ్రీ పట్టాభిరాముడి పుష్పయాగం



పుష్పాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న టిటిడి అధికారులు, అర్చకులు.

**వాల్మీకిపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**

వాల్మీకిపురం శ్రీ పట్టాభిరాముడి సాలకట్ల బ్రహ్మోత్సవాలు శనివారం పుష్పయాగంతో ముగిసాయి. స్వామివారికి పుష్పయాగం, మహ్వానైవేద్యం, పుష్ప ప్రసాద వితరణ కార్యక్రమాలు టిటిడి వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ కన్నులపండువగా సాగింది. వేకువజామున స్వామివారికి సుప్రభాతం, శుద్ధి, పంచాంగ శ్రవణం, తోమాలసేవ, అర్చన, మొదటి గంట, బలి, శాత్తుమొర నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా సాగింది. పుష్పయాగానికి తెచ్చిన వివిధ రకాల పుష్పాలను తిరుమాఢ వీధుల్లో ఊరేగించి, పట్టాభిరామాలయంలో స్వామివారికి పుష్పయాగం, మహ్వానైవేద్యం, పుష్పప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం కిక్కిరిసింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగరాజ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో హ్యాట్రిక్



ఉత్తీర్ణులైన విద్యార్థులతో అధ్యాపక బృందం

**పీలేరు కె.వి.పల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**

కె.వి పల్లి మండలం లోని గ్యారంపల్లి ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాలు విజయభేరి మోగించింది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 113 మంది పరీక్ష రాయగా 113 మంది పాసయ్యారు. MPC గ్రూప్ నందు పవన్ కుమార్ 986/1000, సింహాద్రి 982/1000, BPC గ్రూపు నందు అబ్దుల్ సమీర్ 984/1000, రోహిత్ 984/1000, పవన్ కుమార్ రాజు 983/1000 అదేవిధంగా లీనిది గ్రూపునందు భరత్ 976/1000, శ్రీకాంత్ రెడ్డి 967/1000 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 116 మంది పరీక్ష రాయగా 114 మంది పాసయ్యారు. అభినందన కార్యక్రమంలో లెక్చరర్స్ రమాదేవి, శేఖర్, అన్నపూర్ణ, హరినాథ్, కొండయ్య, రామకృష్ణ, తనూజ, నాగేంద్ర, సౌజన్య, షకీల్, ప్రసాద్ నాయక్, సయ్యద్ భాష మొదలగువారు పాల్గొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి చక్కని క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్య, యోగ, ధ్యానం, క్రీడలు ప్రశాంత వాతావరణములో విద్యార్థులకు నేర్పించుట కళాశాల ప్రత్యేకత అని,100 ఫలితాలు రావడానికి కారణమని ప్రిన్సిపల్ చెన్నకేశవులు తెలియజేశారు. కళాశాలలో చక్కటి వసతి గృహం, తరగతి గదులు, శ్రీ సరస్వతి మాత మందిరము, ఆహ్లాదకరమైన బొటానికల్ గార్డెన్, కిచెన్ గార్డెన్ ఉండుట విద్యార్థులకు గొప్ప వరం అని ప్రిన్సిపాల్, అధ్యాపకులు తెలియజేశారు.

## ఆర్ఆర్జిఆర్ కళాశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

**గాలివీడు, ఏప్రిల్ 1(ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని రెడ్డప్పగారి రాజగోపాల్‌రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఉత్తమ పలితాలు సాధించారని ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి తెలిపారు. శనివారం విడుదలైన ఫలితాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం 954 హర్శిక సీఈసీలో ఎంపీసీలో ఉశ్రీన 940, చందన 930 మొదటి సంవత్సరం ఎంపీసీలో తశ్మీయ 438, అనిత 423 మిగతా గ్రూపుల్లో ఉత్తమ మార్కులు సాధించారని ఆయన తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్టియర్లో అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కళాశాలలో అన్ని సబ్జెక్టులకు నిపుణులైన అనుభవం కలిగిన అధ్యాపకులు పనిచేస్తున్నారని వివరించారు. గత విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఉత్తమ మార్కులు సాధించి తమ విద్యార్థినులను కళాశాల పేరును జిల్లా స్థాయిలో ఉత్తమ పలితాలతో నిలిపారన్నారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఇంగ్లీష్ మీడియం గ్రూపులు కలవని, కావున విద్యార్థులు తల్లిదండ్రులు, ప్రిన్సిపల్, అధ్యాపకులను కళాశాలలో సంప్రదించి సలహాలను పొందవలసిందిగా ప్రిన్సిపల్ కోరారు.

## విద్యార్థులు ఫలితాల్లో ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

**మదనపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



ఇంటర్‌మీడియట్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా శనివారం ఓ ప్రకటనలో సూచించారు. పరీక్షా ఫలితాల్లో రిజల్ట్ ఏదైనా ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంతో ఉండాలన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు, బంధుమిత్రులు, సన్నిహితులు ఎగతాళి చేయకుండా వారిని ప్రోత్సహించాలన్నారు. పరీక్షా ఫలితాల పట్ల ప్రతి ఒక్కరూ సమన్వయం పాటించాలన్నారు. ముఖ్యంగా పరీక్ష ఫలితాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా టేకిట్‌ఈజీగా వ్యవహరించాలని సూచించారు. ఫెయిల్ అయిన వారిని దుర్భాషలాడడం, ఎగతాళి చేయడం, పక్కవారిని చూసి నేర్చుకో అన్న సూటిపోటి మాటలను అనరాదని ఎమ్మెల్యే సూచించారు. ఫెయిల్ వారికి మళ్ళీ అవకాశం ఉందని ప్రోత్సహించి ప్రేమగ ఆదరించాలన్నారు. తొలుత ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజకవర్గంలోని ప్రజాసమస్యలపై పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీటి పరిష్కారానికి ఆయన ఆయాశాఖల అధికారులతో మాట్లాడారు.

## 989మార్కులతో తేజశ్వని టౌన్‌ఫస్ట్



**మదనపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**

ఇంటర్‌మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని ఆర్.తేజశ్వని 1000లకు గానూ 989మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీధర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ మధూకర్‌రెడ్డి, అధ్యాపకులు విద్యార్థినిని, తల్లిదండ్రులను రామశేషులనుఅభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంపిసి గ్రూపులో అత్యధిక మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల తమ కళాశాలకు పేరు ప్రఖ్యాతలు వచ్చాయన్నారు. విద్యార్థిని ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల పట్టణంలోని పలువురు అభినందనించారు. విద్యార్థినికి శ్రీచైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం ఉత్తమ విద్యాబోధన చేయడం పట్ల విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## క్యూయెన్ఎక్స్ అండ్ పేస్కేల్‌తో మిట్స్ ఎంఓయు



**కురబలకోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల క్యూయెన్ఎక్స్ అండ్ పేస్కేల్ టెక్నాలజీస్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు ఆటోమెటిక్ సాఫ్ట్‌వేరులో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఆ టెక్నాలీజ్‌తో ఒప్పందం కుదుర్చుకొన్నట్లు తెలిపారు. విద్యార్థులను అద్యాపకులతో సాంకేతిక పరిశోదన నైపుణ్యాభివృద్ధి చేయుటకు కృషిచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్‌బెడెడ్‌సిస్టమ్స్, ఆటోమెటిక్ ఆవిష్కరణలను పెంపొందించుటకు పరిశోదన, అభివృద్ధి, పరిశ్రమల ఆదారిత శిక్షణా కార్యక్రమాలు, అధునాతన సాంకేతిక చొరవలతో ప్రభావంతమైన అవకాశాలను సృష్టించే భాగస్వామ్య దృష్టితో ఈ లక్ష్యం పెట్టుకొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నాలజీస్ మరియు మిట్స్ ముఖ్య ప్రతినిధులు ఎంఓఎం సంతకాలుచేసి ఒప్పందాలు కుదుర్చుకొన్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులు చదువుతోపాటు ప్రతిభ కలిగి ఉండాలి



**బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

మన రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు చాలా మెండుగా ఉన్నాయని వాటిని సద్వినియోగపరచుకోవాలని ప్రొద్దుటూర్ వెటర్నరీ సైన్స్ కాలేజ్ అసోసియేట్ డీన్, సీఈవో, సి.ఎ.ఆర్.ఎల్. సి.హెచ్. శ్రీనివాస్ ప్రసాద్ లు పేర్కొన్నారు .శనివారం శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ చదువుతోపాటు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్, ఉద్యోగాలకు సరిపోయే ప్రాథమిక సమాచారం ఉన్న ప్రతి విద్యార్థికి అవకాశాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. అనంతరం బద్వేల్ సెంచరీ ప్యానల్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ డి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో టెక్నాలజీ ప్రజలను నడిపిస్తుందని కనుక ప్రతి విద్యార్థి టెక్నాలజీని మంచి విషయాలకు వినియోగించుకొని వాళ్ల జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూర్ శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ కాలేజ్ అధ్యాపకులు ఆచార్య రాచపూడి సాయి దిలీప్ గుప్తా, కాశి అన్నపూర్ణ సత్రం సెక్రటరీ మునగా పద్మనాభయ్య, బద్వేల్ పాలిటెక్నికల్ కాలేజ్ రిటైర్ ప్రిన్సిపల్ జబ్బార్, నాగభూషణం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి. బాల ఓబులేష్ , నాగభూషణం వెటర్నరీ అండ్ ఫిజియోథెరపీ కాలేజ్ ఇంచార్జ్ షాహినా, నాగభూషణం ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ కిరణ్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

2025 వ సంవత్సరం మార్చి నెలలో జరిగిన ఇంటర్ పరీక్షలకు సంబంధించి శనివారం వెలువడిన ఫలితాలలో బద్వేల్ శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు టౌన్ ఫస్ట్ తో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించారు. ఇందులో భాగంగా జూనియర్ ఇంటర్ నందు 475 మార్కులతో దర్శన్ టౌన్ ఫస్ట్, కె వెంకట సాయి 462 మార్కులు , బి హాసిని 458 మార్కులు , జి దస్తగిరి458 మార్కులు సాధించడంతోపాటు 21 మంది కి 400 పైగా మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ ఎం. లక్ష్మీనారాయణ మరియు కరస్పాండెంట్ కత్తెరపల్లి రామ మోహన్ రెడ్డి లు పేర్కొన్నారు. అలాగే సీనియర్ ఇంటర్ నందు పీవీ. సుభాషిని 975 మార్కులతో కాలేజ్ టాపర్ గా నిలిచారన్నారు. వీరితో పాటు అనిత 972 మార్కులు,సువర్ణ 966,ఎం. యాసిన్ 965 మార్కులు , పి. సృజన 953 మార్కులు తోపాటుగా 20 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారనీ తెలియజేశారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మరియు అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ లతో పాటు డైరెక్టర్లు రామలింగారెడ్డి, గాధం శెట్టి శ్రీనివాసులు అభినందించారు



## సత్తా చాటిన జమ్మలమడుగు విద్యార్థులు



**జమ్మలమడుగు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు పట్టణంలో ఉన్న సాయి పరమేశ్వర జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. కళాశాల విద్యార్థులు మొదటి, 2వ ఏడాది విద్యార్థులు అన్ని గ్రూపుల్లోనూ అత్యుత్తమ మార్కులు సాధించి స్టేట్ ర్యాంకులతో పాటు టౌన్ స్థాయిలో సత్తా చాటారు. మట్టిలో మాణిక్యాల్లాంటి తమ విద్యార్థుల ప్రతిభతో కళాశాల జమ్మలమడుగులో మరియు రాష్ట్రంలో 5, 7, 9వ స్థానాల్లో నిలిచిందని ఆ కళాశాల కరస్పాండెంట్ పాల నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి ఎంపీసీలో హాసిని భాయ్ 464 మార్కులతో స్టేట్ 5వ ర్యాంకు, సెకెండ్ ఇయర్‌లో విద్యార్థులు సత్తా చాటారన్నారు. ఎంపీసీలో సర్వజ్ఞ 987 మార్కులతో టౌన్ ఫస్ట్ నిలిచిందన్నారు. బైపీసీలో భావన 972 మార్కులు, గురు లలిత 971 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారన్నారు. జి.లావణ్య 933 మార్కులతో ఉత్తమ ఫలితం సాధించారన్నారు. విద్యార్థుల అంకిత భావం, ఉపాధ్యాయుల నిరంతర కృషి, ప్రోత్సాహం వల్లే ఈ అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. ఈ ఘన విజయం సాయి పరమేశ్వర జూనియర్ కళాశాల ఉన్నత ప్రమాణాలకు నిదర్శనమన్నారు.

## వైభవంగా స్వామి అమ్మవారికి క్షీరాభిషేకం

**గోపవరం, ఏప్రిల్ 12, ప్రభాత వార్త**



మండలంలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు చైత్ర మాసం ఆరంభంతో రెండవ శనివారం సందర్భంగా స్వామి,అమ్మ వార్లకు పౌర్ణమి సందర్భంగా క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజ అలంకారం నిర్వహించడం జరిగినది. సూర్యకిరణాలు స్వామి, అమ్మ వారి నేత్రాలకు,శిర్షముకు తాకటం జరిగినది, సూర్య కిరణాల కాంతిలో స్వామి అమ్మవార్లు చాలా ప్రకాశవంతంగా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగినది. తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 14వ తేది మంగళవారం రోజున స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకం కలదు కానీ ఈ అభిషేకంలో పాల్గొనదల్చిన భక్తులు ఉదయం 5:30 గంటలు చేరుకోవాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారు వల్లెరవారి పల్లె గ్రామానికి చెందిన కాకాని. కృష్ణయ్య సతీమణి లక్ష్మీదేవి పలువురు, ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి కళ్యాణం

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**

రామేశ్వరం లోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం ఉదయం 7 గంటలకు కలశ పూజ, హోమము, అనంతరం ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు దేవస్థానం నందు గంగా రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం జరిగింది. కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. అనంతరం రాత్రి 9 గంటలకు స్వామి వారిని హంస వాహనంపై వేంచేసింపచేసి రామేశ్వరం పుర వీధుల్లో మేళతాళాలు,మంగళ వాయిద్యములతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.

## బేసిక్ ప్రైమరీ స్కూల్ గానే కొనసాగించండి



**పోరుమామిళ్ల రూరల్, ఏప్రిల్ 12ప్రభాత వార్త:**

పోరుమామిళ్ల గ్రామం, ముస్లిం కోట వీధిలో దాదాపు 1928 వ సంవత్సరం నుంచి ఉర్దూ స్కూల్ నడుస్తున్నదని ప్రభుత్వం కొత్త జీవో ద్వారా ఈ పాఠశాలను మార్చాలని చూస్తుందని ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కొని ఎంపీపీఎస్ ఉర్దూ మెయిన్ స్కూల్ ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ, జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ కి శనివారం పిసిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 117 జీవో ద్వారా 3, 4, 5 తరగతులను గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉర్దూ హైస్కూల్ నందు చేర్చడం జరిగినదని మిగిలిన 1, 2 తరగతిలో విద్యార్థులు ఇక్కడే ఉన్నారని, ఇప్పుడు ఈ ప్రభుత్వం వారు కొత్త జీవో ద్వారా ఫౌండేషన్ ప్లస్ గా ఉన్న ఈ స్కూల్ ను ఫౌండేషన్ స్కూల్ గా మార్చుటకు ప్రతిపాదనలు పంపి ఉన్నారని, అలా కాకుండా ఈ స్కూల్ ను బేసిక్ ప్రైమరీ స్కూల్ గానే కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గంగయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు శామీర్,ముజాహిద్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన నాగ సుశ్రీత.

**చిట్వేలి, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:**



ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో చిట్వేలి గ్రామానికి చెందిన కామిశెట్టి నాగ సుశ్రీత 969/1000 సాధించింది. తిరుపతి అమరావతి కాలేజీలో ఎంపీసీ నందు విద్యను అభ్యసిస్తున్న తాను శనివారం వెలువడ్డ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించినట్లు తండ్రి కామిశెట్టి సునీల్ తెలిపారు.

## నారాయణ కళాశాల మండలంలో మొదటి స్థానం కైవసం

**వేంపల్లి ఏప్రిల్ 12,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలిత లలో వేంపల్లి నారాయణ జూనియర్ కాలేజీ ప్రారంభం లో నే మండల లో బైపీసీ లో 429/440 సాధించిమొదటి స్థానం నిలిచి నట్లు ఆ కళాశాల కరెస్పాండంట్ నారాయణ రెడ్డి తెలిపారు..ఇంటర్ మొదటి సంవత్సరం లో వంద శాతం ఫలితాలు సాధించనట్లు ఆయన తెలిపారు.అధిక మార్కులు సాధించిన విద్యార్థులు కు అలాగే ఈ ఫలితం కోసం కృషి చేసిన అధ్యాపక బ్రంధానికి ఆయన అభినందనలు తెలిపారు..

## మెరుగైన ఇంటర్ ఫలితాలు...

**.వేంపల్లి. వేంపల్లి ఏప్రిల్ 12,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడదల చేసిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ మరియు సెకండ్ ఇయర్స్ ఫలితాలలో వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారాని ఆ కళాశాల ప్రిన్సిపాల్ రామసుబ్బయ్య తెలిపారు. ఇంటర్ సెకండ్ ఇయర్ నందు మన కళాశాలలో 19 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా 18 మంది ఉత్తీర్ణత సాధిచారన్నారు. అలాగే ఇంటర్ ఫస్ట్ ఇయర్ నందు 75 మంది విద్యార్థులు పరీక్ష హాజరు కాగా 57 మంది పాస్ అయ్యారాన్నారు ఎంపీసీ గ్రూప్ లో ప్రణీత 446 రాగిణి 445 మార్కులు అలాగే బైపీసీ నందు యెషశ్విని 360 మార్కులు సి ఈ సి గ్రూప్ నుండి 360 మార్కులు సాధించారన్నారు.